

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 17 జనవరి 2026 15 పేజీలు


# సంబరంగా సంక్రాంతి సంబరాలు

- వాకిట్లో ముచ్చట గొలిపే ముగ్గులు - గాలిపటాలతో చిన్నారుల కేరింతలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గురువారం సంక్రాంతి పండుగను అంగరంగా వైభవంగా నిర్వహించారు. పొద్దు పొడవక ముందే నిద్ర లేచిన ఆడపడుచులు తలంటు చేసి ఇంటిముందు అలుకు చల్లి ఇంద్ర ధనుస్సులను తలపించే ముగ్గులు వేసి గొబ్బిదేవతకు పూజలు చేసి ఇంటి ముందు హరిదాసులు కీర్తనలు పడుతుంటే గంగిరెద్దుల వారు, బుడబుక్కలోల్లు ఇంటి ముందు సందడి చేస్తుంటే వారికి దానధర్మాలు చేయగా చిన్నారులు గాలి పటాలతో కేరింతలు కొడుతుంటే ఆయా వార్డులు, గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించగా పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయగా ఆయా చోట్ల గోధరంగదేవి కళ్యాణం నిర్వహించగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి.

(వివరాలు లోపలి పేజిల్లో)







# వేములవాడ అభివృద్ధి పథంలో ముందుకెళ్లేలా ప్రభుత్వం యోచన

- తుది దశలో మేడారంలో గద్దెల పునర్నిర్మాణ పనులు
- భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా అభివృద్ధి
- అన్ని వర్గాల సంక్షేమానికి నిధులు
- మహిళా సంఘాలకు భవనాలు నిర్మిస్తాము
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



సూర్య, వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న దని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (మిగతా 2లో)

## సార్ టికెట్ నాకే ఇవ్వండి... నేనే గెలుస్తా...

- అందరూ నావారే దరఖాస్తు చేసుకోండి
- పోటీదారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సూర్య జగిత్యాల (వివరాలు లోపలి పేజిల్లో)

## ప్రకృతి రమణీయం..అంజన్న ఆలయం... మల్లారెడ్డిపేట అంజన్న జాతర పోయొద్దామా...!

- వైభవంగా మాండవ్య నది తీరాన 18న మాఘ అమావాస్య జాతర..

సూర్య గంభీరావుపేట (వివరాలు లోపలి పేజిల్లో)

## అక్రమ కట్టడాలపై చర్యలేవి సారు ??

- నోటీసులకే పరిమితం అవుతున్న అధికారుల చర్యలు...

సూర్యముస్తాబాద్ (వివరాలు లోపలి పేజిల్లో)

## మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సూర్య రుద్రంగి

రుద్రంగి బిడ్డగా మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో మండల రిసోర్స్ భవనంను జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్, అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది (మిగతా 2లో)



## రిజర్వేషన్లపై అభ్యర్థుల ఎదురు చూపు

- మూడు నాలుగు వార్డులు చుట్టుకొస్తున్న నేతలు
- ఆశావాహుల భవితవ్యం తేల్చనున్న రిజర్వేషన్లు

సూర్య జమ్మికుంట 8లో



# వేములవాడ అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలా ప్రభుత్వం యోచన

**(మొదటి పేజీ తరువాయి)**

సీతక్క తెలిపారు.ఎ వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను రూ. కోటితో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా మంత్రి సీతక్క మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి భక్తుల విశ్వాసాలు, నమ్మకాలకు అనుగుణంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణకు రెండు బడ్జెట్ లలో కలిపి రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేశారని, సీఎం, ఇతర మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వివిధ శాఖల నుంచి నిధులు తీసుకువచ్చి వసతులు కల్పిస్తున్నారని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మన్ కుమార్ చేసిన కృషి, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, ఆసక్తితో రాజన్న ఆలయ విస్తరణకు నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల దేవుడిగా పేరుగాంచిన రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులకు రూ. 200 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసారని వెల్లడించారు. వందల ఏండ్లపాటు చరిత్రలో నిలిచేలా..చరిత్ర తెలిసేలా నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని వివరించారు. మేడారం జాతరకు ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గుర్తు చేసారు. మేడారం జాతరకు ఇక్కడి భక్తులు రావాలని కోరారు. ఇటు రాజన్న ఆలయ విస్తరణ పనులు, మేడారం గద్దెల పునర్నిర్మాణ పనులు జరుగుతుండడంతో సీఎం రేవంత్ రెడ్డి సంతోషంగా ఉన్నారని వివరించారు. రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి అయిన తరువాత వస్తానని తెలిపారు. విప్ అడిగిన పనులకు మంత్రి సానుకూలగా స్పందించారు.వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి . వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగాఎ ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణలో భాగంగా మల్లారం జంక్షన్ నుంచి బతుకమ్మ తెప్ప, బ్రిడ్జి మీదుగా జగిత్యాల బస్ స్టాండ్ (సాయి రక్ష) వరకు మొత్తం 3. 6 కిలోమీటర్ల పరిధిలో 146 విద్యుత్ స్థంబాలతో సుందరీకరణ పనులకు సుమారు 2 కోట్ల 65



లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. వేములవాడ పరిధిలోని నాంపల్లి గుట్ట నుండి సంకేపల్లి వరకు పాత రోడ్డు ఉందని దానిని అభివృద్ధి చేయాలని, కోనాయపల్లి కాషాయపల్లి మధ్యలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని, బాలానగర్ షత్రాజ్ పల్లి మధ్యలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, రుద్రంగి భీమారం మండలాల్లో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణం చేపట్టాలని మంత్రిని ప్రభుత్వ విప్ కోరారు.వీటీఏడీఏ వైస్ చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గా శ్రీ రాజ రాజేశ్వర ఆలయ అభివృద్ధి పనుల్లో బాగస్వామి కావడం అదృష్టమని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తిప్పాపూర్ జంక్షన్ వద్ద శివుడి థీమ్ తో అభివృద్ధి చేస్తామని వివరించారు. వీటీఏడీఏ ఆద్వర్యంలో రాజరాజేశ్వరస్వామి ఆలయంతో పాటుగా బద్ది పోచమ్మ ఆలయం, గుడి చెరువు సుందరికరణ, వేములవాడ మున్సిపల్ రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు ఉన్నారు.





# దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - కలెక్టరేట్ లో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో దివ్యాంగుల ఉపకరణాల ఉచిత పంపిణీ కార్యక్రమం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వాకర్స్, బ్యాటరీ సైకిళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉచిత ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వాకర్స్, బ్యాటరీ సైకిళ్ళ పంపిణీ వారి జీవితాల్లో మార్పు తీసుకు వస్తుందని అన్నారు. దివ్యాంగులు సమాజంలో స్వావలంబులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలవుతున్నాయని తెలిపారు. అర్హులైన ఒక్కరూ మిగలకుండా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్కూటీలు, బ్యాటరీ వాకర్స్,



బ్యాటరీ సైకిళ్ళు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని అన్నారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి పథకాలు రూపొంది స్తున్నామని తెలిపారు. వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు. సమాన హక్కులు, సమాన అవకాశాలే ప్రభుత్వ విధానమన్నారు. సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. దివ్యాంగుల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ వారి పక్షానే ఉంటుందని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. తద్వారా సంక్షేమ శాఖ సేవలు మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల ద్వారా సరైన ఉపకరణాలు అందిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నామని చెప్పారు. వారి సూచనలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా ఉంటాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అందరికీ గౌరవప్రదమైన జీవనం కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. సంక్షేమం ద్వారా సమాజంలో సమతుల్యత సాధ్యమవుతుందని చెప్పారు. దివ్యాంగులు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వారి వెన్నంటి ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. దివ్యాంగుల కోసం అన్నిరకాలుగా అందుబాటులో ఉండి అన్ని రకాలుగా అర్హులైన ప్రతిఒక్కరికి కూడా ప్రభుత్వ ప్రయోజనాలు అందేవిధంగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూవో నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి

**(మొదటి పేజీ తరువాయి)**

శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో 21 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుద్రంగిలో మండల రిసోర్స్ భవనం ఏర్పాటుతో విద్యాభివృద్ధి సమావేశాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయల కోసం ఇంటిగ్రేటెడ్ భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామన్నారు. స్థానికుల కోరిక మేరకు క్రీడ మైదానం ఏర్పాటు చేస్తామన్నారు. ఏటీసీ ఏర్పాటుతో మండలంతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్నారన్నారు.ఎల్లంపెల్లి ప్రాజెక్టు నుంచి నియోజకవర్గానికి త్వరలోనే సాగు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. 132/33 కేవీ సబ్ స్టేషన్ పనులు ప్రారంభిస్తామన్నారు.రుద్రంగిలో కుక్కల గండితండాకు బీటీ రోడ్డు, పలు సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేశామన్నారు. 90 పడకల ఆసుపత్రి పనులు జరుగుతున్నాయన్నారు. 62లక్షలతో రామకృష్ణపూర్ పల్లెకు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకుకృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాదాభాయి, డీఈఓ వినోద్ కుమార్, ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, తాసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ, ఉపసర్పంచ్ అభిలాష్, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సామ మోహన్ రెడ్డి తో పాటు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

**- ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య ధర్మపురి:**



రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ధర్మపురి మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వీరి వెంట జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు, ఎమ్మార్వో శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి పర్వదిన వేడుకలు

**- ఆకట్టుకున్న ఎడ్ల బండ్ల ఊరేగింపు**

**సూర్య, హుజురాబాద్**

సంక్రాంతి పర్వదినశీ సందర్భంగా గురువారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద భక్తిశ్రద్ధలతో ఆనంద ఉత్సాహల మధ్య ఘనంగా వేడుకలు జరిగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవాలయాన్ని ఈవో సుధాకర్, అధికారులు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరింపజేశారు. భక్తులు స్వామివారి దర్శనానికి రావడానికి వీలుగా బారికేడ్లను నిర్మించారు. గురువారం రాత్రి సాంప్రదాయం ప్రకారం పట్టణంలోని ఆరే, ప్రతాపవాడ లకు చెందిన ఎడ్లబండ్లను అందంగా అలంకరింపజేసి డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకొని రాగా ఆలయం వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. డాన్స్ మాస్టర్ శ్వేత ఆధ్వర్యంలో చిన్నారులు కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పర్వదిన వేడుకలు అందరికి కనపడే విధంగా రెండు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఏఎస్ఐ కమల, ఇతర పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.





నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 17 జనవరి 2026 3


# రెడ్డిలు స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**- జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**




రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బరిలో నిలిచి విజయం సాధించాలని రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవలే జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో రెడ్డి సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బైపాస్‌లోని నూతనంగా నిర్మించిన రెడ్డి సంఘ భవనంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రెడ్డి కులానికి చెందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు చాలా మంది గెలుపొందడం సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి జనరల్ స్థానాల్లో రెడ్డి కుల బాంధవులు బరిలో నిలిచి విజయం సాధించాలన్నారు. రెడ్డిలంతా ఐక్యంగా ఉండి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రెడ్డిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఫండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ చేయబడిందని, సంఘానికి విరాళాలు అందించే వారికి టాక్సీ ఎగ్జామ్ప్స్ ఉంటుందన్నారు. పారదర్శకంగా పాలన కొనసాగిస్తూ సంఘ అభివృద్ధికి తమ పాలకవర్గం కృషి చేస్తుందని కృష్ణారెడ్డి తెలిపారు.భవన నిర్మాణానికి నిధుల సమీకరణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీఆర్ సహాయ సహకారాలు తీసుకుంటామని తెలిపారు.సంఘ అభి వృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు కూర అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,కోర్ కమిటీ సభ్యుడు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూర్మాని లింగారెడ్డి,కరీంనగర్ డీసీఎంఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, సెస్ డైరెక్టర్లు సందుపట్ల అంజిరెడ్డి,రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మడుపు ప్రమోదరెడ్డి,ఎగుమామిడి కృష్ణారెడ్డి,నరెడ్ల రాఘవ రెడ్డి,నరసింహారెడ్డి, తిరుపతి రెడ్డి,ప్రసాద్ రెడ్డి, వెంకట్ రెడ్డి,కమలాకర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి దుంద్రా జలజా రెడ్డి, తిరుపతి రెడ్డి,కనకారెడ్డి,బాల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,పాతూరి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పద్మశాలి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ ఆదర్శ పద్మశాలి సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం. సంఘం అధ్యక్షులుగా వేముల రాములుతో పాటు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.శాంతినగర్ ఆదర్శ పద్మశాలి సంఘానికి ఇటీవలే ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా వేముల రాములు,ఉపాధ్యక్షులుగా వెంగళ అశోక్, ప్రధాన కార్యదర్శి గుడ్ల విష్ణు,సహాయ కార్యదర్శి మాదాసు వెంకటేశంలతో పాటు పాలకవర్గ సభ్యులు ఎన్నిక కాగా కుల పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటగా సభ్యులచే ప్రమాణం చేయించి నియామక పత్రాలను అందిస్తూ పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల బాలయ్య, పట్టణ అధ్యక్షుడు దూడం శంకర్ మాట్లాడుతూ పద్మశాలిల్లంతా ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పద్మశాలీలకు అండగా నిలిచి వారి విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి మండల సత్యం, మాజీ కౌన్సిలర్ అడ్డగట్ల మురళి,రాపెల్లి దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెటూరులో పాటల సందడి...

**- ప్రవేట్ సాంగ్ ను ప్రారంభించిన సర్పంచ్ గండి నారాయణ**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కొచ్చగుట్ట తండాకు చెందిన లావుడ్య విష్ణు, సవితా రాథోడ్ వీరిద్దరి కాంబినేషన్లో ఒక ప్రైవేట్ పాట నిర్మించగా ఇట్టి పాటను శుక్రవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ లో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ యువత తమలోని ప్రతిభను కనబడుచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.యువత అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రజలందరూ ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం పత్రాలు అందజేత

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకం అర్హులైన 500 మంది లబ్ధిదారులకు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజు గృహ జ్యోతి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ విద్యుత్ సిబ్బంది అసిస్టెంట్ హెల్పర్ శ్రీహరి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, లబ్ధిదారులు రైతులు పాల్గొన్నారు.

## నూతన బోర్ మోటర్ ప్రారంభోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల బల్దియాలోని 14వ వార్డు శాంతినగర్‌లో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో వేసిన బోరు మోటర్‌ను మాజీ కౌన్సిలర్,అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మాధవి మురళి చేతుల మీదుగా ప్రారంభించారు.14వ వార్డు శాంతినగర్ లో కేటీఆర్ సహకారంతో బోరు మోటర్ ఏర్పాటు చేయగా పైప్ లైన్ లేక రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి ఉంది.కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఒక పైసా రాకపోవడంతో మాజీ కౌన్సిలర్ అడ్డగట్ల మాధవి మురళిలు తమ సొంత ఖర్చులతో పైప్ లైన్ వేసి ప్రారంభించారు.మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ బోర్ మోటార్ ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా జరిగేందుకు ఏర్పాటు చేసినట్లు మురళి తెలిపారు.

## మండలంలో 7 వేల ఎకరాల్లో వరి సాగు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలో యాసంగి వరి నాట్లు పూర్తయ్యాయి. ఈ ఏడాది సుమారు 7,000 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు ఎంఏఓ జయ తెలిపారు. సాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని కొంతమంది రైతులు నెల ముందే నాట్లు పూర్తి చేసుకున్నారని వివరించారు. సాగు పెరగడంతో దిగుబడి కూడా ఆశాజనకంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.పంటల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించాలని ఎంఏఓ సూచించారు.

## పోలింగ్ స్టేషన్ తుది జాబితా విడుదల

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గోనె అన్వేష్ పోలింగ్ స్టేషన్ తుది జాబితా విడుదల చేశారు.అలాగే పోలింగ్ స్టేషన్ వారీగా తుది ఫోటో ఓటరు జాబితా కూడా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి సంపత్, టీపిబోవో, బి వినోద్, టీవో, పి అన్వేష్ ఇతర మున్సిపల్ సిబంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాయకు అంతరాయం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో 33/11 సబ్స్టేషన్ మరమ్మతులు జరుగుతున్నందున నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వీర్నపల్లి, గ్రామ ప్రజలు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు

**- గ్రామాల్లో ముగ్గుల, పతంగుల పోటీలు**

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంక్రాంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో మహిళలు ముగ్గులు, యువకులు ఆటలు, చిన్నారులు పతంగుల ఎగురవేసి ఉల్లాసంగా జరుపుకున్నారు. బీజేపీ నాయకులు నంద్యాడపు వెంకటేష్, బోయిని రాజు ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు వాళ్ల సంస్కృతి సంప్రదాయాల్లో ఈ పండుగలు ఒక భాగమని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంక్రాంతి పండగ మండలంలోని రైతులు, మహిళలు, కార్మికులు ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంధం కుంటలో ప్రభుత్వ భూమిపై హద్దులు పాతుటకు కలెక్టర్‌కు పిర్యాదు

**- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ**

**సూర్య బోయినపల్లి**



మండలంలోని తడగొండ గ్రామంలో బంధం కుంట నందు గల ప్రభుత్వ భూమి హద్దులు వివాదంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా శుక్రవారం మండల సర్వేర్,ఆర్ఐ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కుంట వద్ద 435 సర్వే నెంబర్లు సుమారు రెండు ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమి అక్రమంగా సాగు చేసుకుంటున్నారని ఫిర్యాదు రావడంతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగిందని సర్వే చేసి భూమి హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు.

## ఇస్రో సైంటిస్ట్‌గా ఎన్నికైన యువకుడికి ఘన సన్మానం

**- సైంటిస్ట్ సాయిచరణ్ సన్మానించిన సర్పంచ్ మల్లుగారి పద్మ**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చోక్కయ్య గారి శ్రీనివాస్-శివరంజని దంప తుల కుమారుడు సాయి చరణ్ ఇస్రో ఆధ్వ ర్యంలో నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో సైం టిస్ట్ (జియో ఇన్ఫర్మేటిక్స్)గా ఇటీవల ఎంపి క కావడంతో శుక్రవారం గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ-నర్సయ్య గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సైంటిస్ట్ సాయి చరణ్ తండ్రి శ్రీనివాస్ ఆర్టీసీలో సామాన్య ఉద్యోగి. తల్లి శివరంజని గృహిణి, స్వయం కృషితో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరు కున్న యువకుడిని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సయ్య గౌడ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శనివారం 17 జనవరి 2026



# సార్ టికెట్ నాకే ఇవ్వండి... నేనే గెలుస్తా...

**- ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆశావహుల హడావిడి**

**- అందరూ నావారే దరఖాస్తు చేసుకోండి-పరిశీలించి ఇస్తాం**

**- పోటీదారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ వార్డులలో రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. ఎన్నికల షెడ్యూలు తేదీలు దగ్గర పడుతుండడంతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల హడావిడితో ఓవైపు మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం, మరోవైపు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ కార్యాలయం వద్ద ఆశావహులు తమ మద్దతుదారులతో హడావిడి చేస్తూ తనకే టికెట్ ఇవ్వాలని కచ్చితంగా గెలుస్తానంటూ ఆయా నాయకులను ఒప్పించి మెప్పించి టికెట్ సాధించే ప్రయత్నాలు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా జగిత్యాలలో మాజీ మంత్రి వర్సెస్ ఎమ్మెల్యే అనే కోణంలో రాజకీయం నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ పార్టీ నుండి ఆయా వార్డులలో టికెట్ ఆశిస్తున్న వారికి శరాఘాతంగా మారాయి. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా వార్డులలో మొదటినుండి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని ఉన్న నాయకులు తమకే టికెట్ రావాలని డిమాండ్ చేస్తూ, వస్తుందని ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ముఖ్యమంత్రి తో కలిసి జగిత్యాల నియోజకవర్గంనీ అభివృద్ధి పథంలో తీసుకువెళ్తాను అంటూ ముందుకు వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గీయుల రాకతో వార్డుల్లో టికెట్ల రాజకీయం మరింత ఆసక్తి కరంగా మారడంతో పాటు ఆయా వార్డులలో కొంత వివాదాలకు కారణం అవుతోంది. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ద్వారానే అభ్యర్థులకు టికెట్లు, కేటాయింపు జరుగుతుందని ఆయన వర్గీయులు ప్రచారం చేసుకుంటుండగా అట్లాంటిది ఏం లేదు ఎమ్మెల్యే ద్వారానే కౌన్సిలర్ అభ్యర్థుల కు టికెట్లు మంజూరి జరుగుతుందని ఎమ్మెల్యే వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమదైన నమ్మకంతో ఎవరికి వారు ఆ యా నాయకుల కార్యాలయాల వద్ద తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు నిరీక్షిస్తున్నారు. కొన్ని వార్డులలో పోటీకి సిద్ధపడ్డ పలువురు చోటమోటా నాయకులు ఇటు ఎమ్మెల్యే అటు మాజీ మంత్రి ల వద్ద తమ దరఖాస్తు ఫారాలు నింపి తమ మద్దతు దారులతో పైరవీలు సైతం సాగిస్తున్నారు. మున్సిపాలిటీలోని ఒక్కో వార్డులో నలుగురు ఐదుగురు అభ్యర్థులు పోటీకి సిద్ధమవుతుండగా అందరూ కూడా కాంగ్రెస్ టికెట్ ను ఆశిస్తున్న వారే కావడంతో టికెట్ ఎవరికీ





దక్కుతుందని ఆయా వార్డులలో ఓటర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు. మరోవైపు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు అనేక వార్డులలో అభ్యర్థులు లేక పోవడంతో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తూ ఇరువురు నాయకుల వద్ద కొంత వెనుకబాటు అం శాన్ని గ్రహిస్తున్న పలువురు నాయకులు బిజెపి, బిఆర్ ఎస్ పార్టీల టికెట్లపై అయినా సరే తాము పోటీ చేసేందుకు, పోటీలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. వార్డులలో పోటీ దారుల సంఖ్య ఎక్కువ కావడంతో ఆయా నాయకులు సైతం అభ్యర్థులను టికెట్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచిస్తున్నారు. దరఖాస్తులను పరిశీలించి హైకమాండ్ బి ఫామ్‌లను జారీ చేస్తుందని, టికెట్లు రానివారు నిరుత్సాహపడకుండా తిరుగుబాటు ఆలోచనలు చేయకుండా తాను సూచించిన తాము చెప్పిన విధంగా అభ్యర్థిని గెలిపించాలని కొందరిని బుజ్జగిస్తూ, మరికొందరికి సుతిమెత్తని తమదైన శైలిలో చెప్తుండడం కొసమెరుపు.

## చలో కరీంనగర్ విజయవంతం చేయాలి

**- టిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఈ నెల 20న మంగళవారం కరీంనగర్‌లో 12 గంటలకు కరీంనగర్ ఆర్ ఎమ్ ఆఫీసు వద్ద జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల అధ్యక్షుడు కంటాల రవీందర్ కోరారు.ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని ఆయన కోరారు. 2017 విశ్రాంత ఉద్యోగులకు ఏరియర్స్ ఇవ్వాలన్నారు. 2021-2025 పేస్కేలు అమలు చేసి ఎరియర్స్ ఇవ్వాలన్నారు. మెడికల్ లో సభ్యత్వం లేని వారికి సభ్యత్వం ఇవ్వాలని, సూపర్ లగ్జరీలో విశ్రాంత ఉద్యోగులకు భార్యా భర్తలతో సహా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.



శుక్రవారం నాడు జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన నిర సన కార్యక్రమాన్ని సక్సెస్ కోసం సన్నద్ధ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జోనల్ అధ్యక్షుడు తోగిటి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి సుధాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొట్లపల్లి సురేందర్ రావు, జిల్లా కార్యదర్శి కస్తూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ముదుగంటి సంతోష్ రెడ్డి, జగిత్యాల డిపో అధ్యక్షుడు కటారి హరి ప్రకాశ్ రావు, కార్యదర్శి జక్కని రాజేశం, కోశాధికారి ఎమ్ ఎల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం జాతర ఆహ్వాన పత్రికను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవ జాతర పోస్టర్ ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ రామ చంద్రరావు, టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచులు హరీష్,సృజన సుశీన్, శ్రీలత రాజుకుమార్, మారుతి, వినోదా లక్ష్మణ్ సీనియర్ నాయకులు, నారపక రమేష్, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు, గంగాధర్, అరుణ్, ఈఓ. శ్రీనివాస్, ఉప సర్పంచ్ జితేందర్, ఆలయ కమిటీ మెంబర్స్ యశోద రమేష్, గుమ్మడి రమేష్, సురేందర్, సత్యనారాయణ, లక్ష్మణ్, సతీష్, జగన్, సత్యం, జూనియర్ అసిస్టెంట్ టు రఘు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

**సూర్య ఎండపల్లి**

మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జగిత్యాల జిల్లా వైద్యాధికారి,డాక్టర్ సుజాత అలాగే డీపీవో రవిందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా,ఆసుపత్రి పరిసరాలను రోగులకు అందుతున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు యోగ గురించి తెలియజేయాలని వారు తెలియజేశారు. చెప్పారు.పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సమీన, మౌనిక,వైద్య సిబ్బంది సిహెచ్.విజయ ఎన్ఓ ఎండి నజియా ఫార్మసిస్ట్ ఎస్ శ్రీనివాస్ ఎంపిహెచ్ ఎ,ఎం,వై చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య, గొల్లపల్లి**



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కరీంనగర్ డైరీ రాఘవపట్నం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబురాలలో భాగంగా ముగ్గుల పోటీలు, వాలీ బాల్ పోటీలు నిర్వహించారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా ఆయా పోటీలలో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించినట్లు సంఘం అధ్యక్షులు బూస లింగయ్య అన్నారు. ముగ్గుల పోటీలలో 89 మంది మహిళలు ముగ్గులు వేయగా ప్రథమ బహుమతి కొలకాని పద్మ, ద్వితీయ బహుమతి కాళ్ళ మౌనిక, తృతీయ బహుమతి బోనాల మానసలు గెలుపొందగా వారికి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు. అలాగే వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరవేణి రవి,మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ గౌడ్, సంఘం అధ్యక్షులు లింగయ్య, సెక్రటరి మల్లేశం, డైరెక్టర్లు పాల్గొన్నారు.



## సారంగాపూర్‌లో సంక్రాంతి సంబరాలు

**- సర్పంచ్ చేకుట - అరుణ శేఖర్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు**

**సూర్య సారంగాపూర్**



మకర సంక్రాంతి పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని సారంగాపూర్ మండల కేంద్రంలో గురువారం స్థానిక సర్పంచ్ చేకుట అరుణ శేఖర్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆటల పోటీలు నిర్వహించారు. సారంగాపూర్ ఎస్సై పాకాల గీత, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కోండ్ర రామ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గుర్రాల రాజేంద ర్రెడ్డి, ఉపసర్పంచ్ ఏలూరు గంగారెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో గ్రామంలోని మహిళలు, యువకులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పండుగ పర్వదినాల సందర్భంగా నిర్వహించే ఈ ఆటల పోటీలు గ్రామంలో సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పుతాయన్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు చేకుట శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థి ఎంపిక

**సూర్య,రాయికల్**



ఈ నెల 18 వ తేదీ నుండి అదిలాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్లీపూర్ జిల్లా పరిషత్. ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదుతున్న పి.జశ్వంత్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పీడీ.కృష్ణ ప్రసాద్‌లు తెలిపారు. ఇటివల మెట్‌పల్లిలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్‌లో గోల్డ్ మెడల్, 60 మీటర్ల పరుగులో బ్రాంజ్ మెడల్‌లు సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు.ఎంపికైన విద్యార్థిని గ్రామ సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డు భద్రతా నియమాలను ప్రజలకు చెప్పండి

### - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**

ప్రభుత్వ ఉద్యోగులు ముఖ్యంగా మున్సిపాలిటీలు, పంచాయితీలు, విద్య, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే వారు రోడ్డు భద్రతా నియమాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. 'అరైవ్-అలైవ్' క్యాంపెయిన్ లో భాగంగా శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వాహనదారులు సురక్షితంగా గమ్యాన్ని చేరాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అరైవ్-అలైవ్ కార్యక్రమంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగి భాగస్వాములు కావాలని కోరారు. మనిషి జీవితం చాలా అమూల్యమైనదని ఒకసారి ఆ జీవితానికి ఏదైనా ఆటంకం, కోల్పోవడం జరిగితే మళ్లీ తిరిగి పొందలేమనే వాస్తవ విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలు పాటించని వాహనదారులకు తమ పోలీసులు జరిమానాలు విధించిన



ప్పటికీ, ఇంకా మార్పు రావడంలేదని, ప్రభుత్వ అధికారికి చెబితే ప్రజలు వింటారని అన్నారు. గ్రామాల్లో సర్పంచ్, విలేజ్ వర్కర్ రహదారి భద్రతా ప్రమాణాలను పాటించని వాహనాలను ఆపి వారితో మాట్లాడి సక్రమ మార్గంలో వెళ్లే విధంగా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని గుర్తు చేశారు. వాహన ప్రమాదంలో నష్టం జరిగితే ఆ కుటుంబం ఎంత బాధపడుతుందో, ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలను చూస్తే అర్థమవుతుందని అన్నారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు వెడల్పు తో పాటు అనేక కార్యక్రమాలను నగర పాలక సంస్థ చేపడుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలు తరచుగా నిర్వహిస్తూ వారి సూచనలను కూడా అమలు చేస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత గురించి పోలీస్ అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు నగర పాలక సంస్థ తీసుకుంటుందని, టైమ్ మేనేజ్ మెంట్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలు కొంత వరకు నివారించవచ్చునని అన్నారు. అనంతరం పలువురు ఉద్యోగులకు సీపీ హెల్మెట్లను ప్రధానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ సిహెచ్.శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎ.ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు, ఎంఈఓ మల్లేష్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృపా భాయ్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ సాగర్, రోడ్లు, భవనాల శాఖ డిఈ జాఫర్ తదితరులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - అంజనీపుత్ర మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో కాల్వ శ్రీరాంపూర్ గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి అన్నారు. ఆయన గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ముదిరాజుల కులస్తుల ఆరాధ్యా దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలను ప్రతి మకర సంక్రాంతి నాడు ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాల మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులందరికీ, కుల పెద్దలకు, పాత్రికేయులకు, పిల్లి రవి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం 2026 సంవత్సర క్యాలెండర్‌ను ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టిన ఊరికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తూ ఉంటున్నానని, అదేవిధంగా భవిష్యత్తులో కూడా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ముదిరాజ్ కులస్తులు పెద్ద ఎత్తున బోనాల మహోత్సవాన్ని నిర్వహించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ ప్రపంచంలో భూమిపైన భూమి 30% మాత్రమే ఉందని మిగతా అంతా కొండలు, గుట్టలు, నీటితో నిండి



ఉందన్నారు. తనకు ఉన్నంతలో ఎక్కడో ఒకచోట భూమిని కొనుగోలు చేస్తే అది కొద్ది రోజుల్లోనే తనంతట అదే 10 రెట్లు పెరిగి మన ఆర్థిక బలోపేతానికి ఎంతో దోహదపడుతుందని సూచించారు. అనంతరం భక్తులందరికీ మహా ప్రసాదాన్ని అందించారు. ప్రజా ప్రతినిధులు బోనాల కార్యక్రమంలో పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు రానవేన శ్రీనివాస్,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ బంగారు రమేష్, సర్పంచులు తులా మనోహర్ రావు, జిన్నా రామచంద్ర రెడ్డి, కలవేన రమా-రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, ఉప సర్పంచ్ గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ఆడెపు శ్రీదేవి రాజు, మాజీ ఎంపీటీసీ పొట్యాల మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ముదిరాజ్ కుల సంఘం నాయకులు చొప్పరి సదానందం, చిలువేరు శ్రీనివాస్, చేప్యాల శ్రీనివాస్, రాన వేన రమేష్, బండారి ఓదెలు, రానవేన క్రాంతి, అక్కల రవి, బంగారి శ్రీనివాస్, వార్డు సభ్యులు, మార్కెట్ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు, ముదురాజ్ కుల పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని లాలపల్లి గ్రామంలోశుక్రవారం శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన నాగవెల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. బ్రహ్మోత్సవాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పాయని, ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా...

### - ప్రతి మహిళ సంఘం సభ్యురాలిగా ఉండాలి...

### - ఏపిఎం శైలజ శాంతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న ప్రతి మహిళ సంఘం సభ్యురాలిగా ఉండేందుకు కృషి చేస్తున్నామని ఏపిఎం శైలజ శాంతి అన్నారు. పెద్దపల్లి మహిళ మండల సమైక్య కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన వృద్ధ మహిళలు కూడా గ్రామంలో సంఘాలుగా ఏర్పాటు చేసుకోవాలని, అందుకు సిఏలకు కూడా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. అలాగే 14 సం. నుండి 18 లోపు బాలికలకు కూడా కిషోర బాలిక (స్నేహ) సంఘాలు గా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. యునిసెఫ్ ద్వారా బలోపేతం చేసి మానసికంగా ఎదుగుదలతో పాటు ఆత్మ స్థైర్యం నిండుతుందని అన్నారు.అలాగే వికలాంగులను గుర్తించి వారిని కూడా సంఘాలుగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంకా ఎవరైనా గ్రామ సంఘంలో చేరాలనుకుంటే సిఏలను సంప్రదించాలని కోరారు.

## తారు రోడ్డుపై కేజీ వీల్స్ ట్రాక్టర్లను నడిపితే కఠిన చర్యలు

### - కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తారు రోడ్డుపై కేజీ వీల్స్ ట్రాక్టర్లను నడిపితే కఠిన చర్యలు తప్పవని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ తెలిపారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని చిన్న రాతుపల్లిలో తారు రోడ్డుపై గుడాల రాజేష్, జంగా అనిల్‌లు ట్రాక్టర్లను కేజీ వీల్స్‌తో తారు రోడ్డుపై నడుపుతుండగా ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం స్థానిక తాహసిల్దార్ జగదీశ్వర్ రావుకు అప్పగించినట్లు ఎస్సై వివరించారు. తారు రోడ్డుపై ట్రాక్టర్లు నడిపితే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలంలోని హను మంతునిపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ ఆద్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రైస్ కుక్కర్, రెండవ బహుమతిగా సీలింగ్ ఫ్యాన్, మూడో బహుమతిగా వాటర్ టిన్ మరియు హాట్ బాక్స్‌లతో పాటు ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్స్ అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు గన్నమనేని తిరుపతి రావు, వార్డ్ సభ్యులు బండి సతీష్, కందుల సదయ్య, దామ మహేందర్, తీగల మల్లేష్, గుర్రాల రాజమల్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓసిపి-3 వర్క్ షాప్ వద్ద దొంగతన యత్నం

### - ఒకరు అరెస్ట్

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



ఫిర్యాదిదారు పోత రాజేష్ సెక్యూరిటీ గార్డ్ (ఆర్‌జి-టూ) , తేదీ 14.01.2026 నాడు ఓసిపి-3 ఓల్డ్ బేస్ వర్క్ షాప్ వద్ద సెకండ్ షిఫ్ట్ డ్యూటీ నిర్వహిస్తున్న సమయంలో, సాయంత్రం సుమారు 6.45 గంటలకు ఇద్దరు వ్యక్తులు దొంగతన ఉద్దేశంతో అక్కడికి వచ్చారు. ఈ క్రమంలో వారు సెక్యూరిటీ గార్డ్‌తో గొడవపడి, ఆయనకు చెందిన బైక్ డ్యూమ్ లైట్‌ను పగలగొట్టినట్లు ఫిర్యాదు చేశారు.ఈ విషయమై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టగా నిందితుడైన మేకల లక్ష్మణ్ (పెంచికల్‌పేట నివాసి)ను అరెస్టు చేయడం జరిగింది. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

మహారాష్ట్ర మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో

# బిజెపి కూటమి విజయం పట్ల కరీంనగర్‌లో బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య, కరీంనగర్**



మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి, మిత్రపక్షాలు కైవసం చేసుకొని విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్‌లు మాట్లాడుతూ దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని, నేడు మహారాష్ట్రలో వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు దీనికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంపై దేశ ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, బిజెపితోనే అభివృద్ధి సాధ్యమనే భావన ప్రజల్లో ఉందన్నారు. ముఖ్యంగా అన్నమలై ను రసమలై అంటూ మహారాష్ట్ర నవనిర్మాణ సేన చీఫ్ రాజ్ థాకరే ఎద్దేవా చేయడం, హఠావో లుంగీ, బజావో పుంగి అని నినాదం చేసినందుకు మహారాష్ట్ర ఓటర్లు థాకరే వ్యాఖ్యలను తిప్పికొడుతూ చెంపపెట్టు లాంటి తీర్పునిచ్చారన్నారు. ముంబై కార్పొరేషన్ నుండి థాకరేను కనుమరుగు చేశారని తెలిపారు. త్వరలో జరగబోయే కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బిజెపి సత్తా చాటి చెబుతామని, నగరపాలక సంస్థపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కొలగని శ్రీనివాస్, వంగల పవన్ బండ రమణా రెడ్డి, కటకంలోకేష్, దుబాల శ్రీనివాస్, బల్బీర్ సింగ్, నాంపల్లి శ్రీనివాస్, గాజె రమేష్, నరహరి లక్ష్మారెడ్డి, ఈసంపల్లి మహేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజు, వాసు, శ్రీధర్, బాలు, సుధాకర్‌లతో పాటు జోన్ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్‌లో శ్రుతిమించిన అధికార అరాచకం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లిపై మాజీ ఎమ్మెల్యే రసమయి ఫైర్**

**- అక్రమ ఇసుక రవాణా విచ్చలవిడి అవినీతి కమీషన్లు వసూళ్లతో రెచ్చిపోతున్న షాడో ఎమ్మెల్యే**

**- ప్రజా సమస్యలపై దృష్టి సారించు - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**సూర్య, తిమ్మాపూర్**



మానకొండూర్ నియోజకవర్గంలో అధికారిక అరాచకం పెరిగిపోయిందని. షాడో ఎమ్మెల్యే వత్తిడితో అధికారులు కూడా తల్లడిల్లిపోతున్నారు అని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తిమ్మాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి నీళ్లలో ఉన్న ఇసుకను తీసుకొని, రూ.కోట్లు సొమ్ము చేసుకుంటున్నాడని తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు సంవత్సరాలలో మానకొండూర్ నియోజకవర్గానికి శని పట్టిందని కాంట్రావెర్స్‌కు కేర్ అఫ్‌గా నిలుస్తుందని అన్నారు.కమిషన్ల వసూళ్లకు అధికారులు బలవుతున్నారని ఆ వైఖరిని మార్చుకోవాలని అన్నారు. నేను ఇక్కడ పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన నా దగ్గర పోలీసుల, రెవెన్యూ, వ్యవసాయ మండల పరిషత్ అధికారులు పనిచేశారు. ఏ ఒక్క అధికారి పై ఇలాంటి కంప్లైంట్ రాలేదు తహసిల్దార్ ఆఫీసుల పనికి షాడో ఎమ్మెల్యే అనుమతి ఎందుకని, ఎమ్మెల్యే చెప్పే దాకా పనులు జరిగే పరిస్థితి లేదని ఆరోపించారు.ప్రొద్దున లేస్తే ఇసుక మీద ఉన్న శ్రద్ధ అధికారులకు బెదిరింపులు ఇంకా చెప్పుకోలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితుల్లో మానకొండూర్ నియోజకవర్గం ఉంది అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని, వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మరోసారి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బంగారు స్వామినాథన్ విగ్రహ ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**

స్థానిక కరీంనగర్‌లోని టీఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం మాజీ అధ్యక్షులు దివంగత బంగారు స్వామినాథన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవోల ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ముఖ్య అతిథులుగా హాజరై స్వామినా థన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు ఘన నివాళులు అర్పించారు. స్వామినాథన్ సతీమణికి సంఘం తరపున నగదు సహాయంతో పాటు బట్టలను అందజేశారు.ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల మధ్య ఐక్యతను భంగపెట్టేలా ఉద్యోగ సంఘాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ప్రభుత్వం తక్షణమే విరమిం చుకోవాలని ఘాటుగా హెచ్చరించారు. ఎంప్లా యిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఒకే ఉద్యోగ సంఘాన్ని ప్రోత్సహిస్తూ మిగిలిన సంఘాలను పక్కన పెట్టడం అన్యాయమని విమర్శించారు. దీనివల్ల ఉద్యోగుల్లో అయోమయం, అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న ప్రభు త్వ ఉద్యోగుల హక్కులు, గౌరవం, భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాలను విభజన రాజకీయాలకు ఉపయోగిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరిస్తూ, పెండింగ్‌లో ఉన్న బిల్లులు, సరెండర్ లీవ్, జీపీఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి జీవో జారీ చేయాలని, ఎంప్లాయీ హెల్త్ స్కీమ్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అవసరమైతే ఉద్యోగుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధమని తెలిపారు.



## వరుస దొంగతనాలతో వీణవంకలో భయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మండల పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. దొంగతనాల కట్టడికి పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ అధికారి ఆవుల తిరుపతి వెల్లడించారు. నేరగాళ్ల ఆట కట్టించేందుకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల్లో తక్షణమే సిసి కెమెరాల (మూడో కన్ను) ఏర్పాటుకు చొరవ చూపాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. గ్రామాల ముఖద్వారాలు, ప్రధాన కూడళ్ల వద్ద కెమెరాలు ఉంటే నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చని తెలిపారు. నేరాల నివారణలో సాంకేతికత కీలకమని, దీనివల్ల భవిష్యత్తులో దొంగతనాలను అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు.పోలీసులతో పాటు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరుగుతున్న వారు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏదైనా ఆపద, అనుమానం వస్తే వెంటనే 'డయల్ 100' కు ఫోన్ చేయాలని సూచించారు. పోలీసులు, ప్రజలు సమన్వయంతో పని చేసినప్పుడే నేరాలను పూర్తిగా అదుపు చేయగలమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి గ్రామ భద్రతలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు.

## హుజురాబాద్‌లో చోరీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ రోడ్ లో పెద్దపాటి భాగ్యలక్ష్మి అనే గృహిణి ఇంట్లో గురువారం రాత్రి తాళం వేసివున్న ఇంట్లో చోరీ జరిగింది. భాగ్యలక్ష్మి పండగ కోసం ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్ళగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న 30 తులాల వెండి, రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## హిందు వాహినిలో చేరిన మానకొండూర్ మండల్ యువకులు

**సూర్య, కొత్తపల్లి**



ప్రముఖ న్యాయవాది,హిందూ వాహిని జిల్లా సంయోజక్ బెజ్జంకి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నలభై మంది యువకులు హిందు వాహినిలో చేరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ వాహిని ప్రాంత సదస్సులు రుద్రోజు శ్రీనివాస్ పాల్గొని హిందూ ధర్మాన్ని దేశభక్తిని యువకులలో ఎందుకు ఉండాలో అనే విషయాన్ని వివరించారు. మానకొండూరు కన్వీనర్‌గా గడ్డి అజయ్,కో కన్వీనర్‌గా రాగుల సంజయ్‌ని నియమించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని నగర సంయోజక్ బిపి యాదవ్,సహసంయోజకులు జలంధర్ రెడ్డి,రాజు,గట్టు నిఖిల్,అభినయ్,సాయి,రాహుల్,రాజు,అవినాష్, గంగరాజు,రవితేజ,సాయి అశ్విత్,సంతోష్,అభిలాష్,ప్రణయ్,సతీష్ సిద్దు పవన్ కళ్యాణ్, ఆకాష్ యశ్వంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరు వాగును పరిశీలించిన ఏసిపి మాధవి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఇప్పలపల్లి మానేరు వాగులో ధ్వంసమైన వ్యవసాయ బావులు, మోటార్లను శుక్రవారం హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ తిరుపతిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల చెరువులు, వాగులను ఆక్రమిస్తూ వ్యవసాయ బావులను పూడ్చిపెట్టిన ఆరోపణల నేపథ్యంలో ఆయన విచారణ చేపట్టారు. పలువురిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్ అభివృద్ధే లక్ష్యం

**- పాకా సురేష్ (పండిత్)**

**సూర్య, కరీంనగర్**



కాంగ్రెస్ పార్టీ ఆశావహుడిగా 45వ డివిజన్ నుంచి పోటీకి సిద్ధమైన పాకా సురేష్ (పండిత్) డివిజన్ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. "అందరూ బాగుండాలి" అనే నినాదంతో ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.45వ డివిజన్ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మౌలిక వసతుల అభివృద్ధి, శుభ్రమైన పరిసరాలు, సంక్షేమ పథకాల సక్రమ అమలుకు పాటుపడతానని హామీ ఇచ్చారు. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పాకా సురేష్ స్పష్టం చేశారు.

## మున్సిపల్ తుది జాబితా విడుదల

**సూర్య, హుజురాబాద్**



త్వరలో జరగనున్న హుజురాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల కోసం రూపొందించిన ఓటర్ల తుది జాబితాను శుక్రవారం విడుదల చేసినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలు – 2026 పురస్కరించుకొని ఎన్నికల సంఘం సూచనల మేరకు వివిధ దరఖాస్తులు అనంతరం మార్పులు, చేర్పుల తర్వాత తుది జాబితాను, పోలింగ్ బూతుల వివరాలను ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టిపిఓ అభినవ్, టిపిఎస్ ఎన్. అశ్విని గాంధీ, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

### గంగుల కమలాకర్ సమక్షంలో...

# బీజేపీ, కాంగ్రెస్ నేతల బిఆర్ఎస్‌లో చేరిక

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని 51వ డివిజన్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ నార్త్ జోన్ సెక్రటరీ బండారి ఆంజనేయులుతో పాటు ఆయన అనుచరులు సుమారు 50 మంది బీజేపీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు.వారికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ, బీజేపీలో అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్లు ఇవ్వకుండా ఇతరులను ఆదరిస్తు న్నారని విమర్శించారు. దీంతో మనస్తాపం చెందిన కార్యకర్తలు బీజేపీని వీడి బిఆర్ఎస్‌లో చేరారని తెలిపారు.తమ హయాంలో నగర అభివృద్ధికి పెద్ద ఎత్తున పనులు జరిగాయని, కాంగ్రెస్, బీజేపీలు అభివృద్ధిని అడ్డుకోవడం తప్ప నిధులు తీసుకురాలేదని గంగుల స్పష్టం చేశారు.



నగర అభివృద్ధి ఎవరి పాలనలో జరిగిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో అవినీతిపరు లకు, దొంగలకు చోటు లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు మేచినేని అశోక్ రావు, గందె మహేష్, బోనాల శ్రీకాంత్, ఐలేందర్ యాదవ్, నాంపల్లి శ్రీనివాస్, జంగిలి సాగర్, మేచినేని పవన్ రావు, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకి శాల సంపత్ రావు, కొమ్ము భూమయ్య, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు బలపడితేనే పేదల హక్కులకు రక్షణ

### - హక్కుల కోసం పోరాడే వారిపై కేంద్రం ఉక్కు పాదం - మర్రి వెంకటస్వామి

**సూర్య, హుజురాబాద్**

బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా ఉంటూ 100 సంవత్సరాలు పోరాట చరిత్ర ఉన్న కమ్యూ నిస్టులు బలపడితేనే పేదల హక్కులకు రక్షణ లభిస్తుందని సిపిఐ సీనియర్ నాయకులు మర్రి వెంకటస్వామి అన్నారు. శుక్రవారం హుజురా బాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లా డుతూ 2025 డిసెంబర్ 26వ తేదికి సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్త యిందన్నారు. సమ సమాజ స్థాపన కోసం సిపిఐ అచంచల పోరాటం చేసిందని, కార్మిక, పేద వర్గాలతో పాటు బడుగు, బలహీన వర్గాల ప్రయోజనం కోసం, పేదల పక్షపాతిగా సిపిఐ పేరు తెచ్చుకుందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత సిపిఐ నాయకులు రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డిలు పార్లమెంటులో ప్రజల పక్షాన పోరాటం చేసి అనేక చట్టాలను తీసుకొని వచ్చార న్నారు. వారి పోరాట ఫలితంగానే దున్నేవాడిదే




భూమి, అటవీ సంరక్షణ చట్టం, సమాచార హక్కు చట్టం లాంటివి అనేకం సాధించారని అన్నారు. వివిధ కారణాల వల్ల దేశంలో కమ్యూ నిస్టుల బలం తగ్గిపోవడంతో పెట్టుబడిదారి వర్గాలు తమకు అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటున్నాయని అన్నారు. ప్రధాని మోడీ కార్పొరేట్ రంగానికి దాసోహం అయ్యారని అన్నారు. వారి ప్రయోజనం కోసమే మోడీ పని చేస్తూ కార్మిక రంగ ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. కమ్యూనిస్టుల ఐక్యత ఉండటం వల్ల అన్ని వర్గాలకు మేలు జరుగుతుం దని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో హక్కుల కోసం పోరాడే వారిపై ఉక్కు పాదం మోపుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో గాదె ఇన్నయ్య లాంటి సామాజిక పోరాట వాదులను కేంద్రం అరెస్టు చేసి జైల్లో పెట్టిందన్నారు. సిపిఐ కమ్యూనిస్టుల ఐక్యత కోసం దృఢ సంకల్పంతో కృషి చేస్తుందని అన్నారు.

**- 18న ఛలో ఖమ్మం...**

ఈనెల 18వ తేదిన సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం లో తలపెట్టిన రాష్ట్రస్థాయి సభను విజయవంతం చేయాలని కోరారు. కమ్యూనిస్టు వాదులు, మేధా వులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి కేరళ ముఖ్యమంత్రి విజయన్, స్టాలిన్, రేవంత్ రెడ్డిలు హాజరు అవుతారని అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది రవీందర్ రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి గరిగే శారద, పట్టణ కార్యదర్శి గరిగే రాములు, నాయకులు రాంపల్లి రోహిత్, అనిల్, అఖిల్, లక్ష్మీ, సంధ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో ఘనంగా ముగ్గుల పోటీలు



**సూర్య, వీణవంక**

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించు కొని వీణవంక మండలంలోని వల్భాపూర్, మల్ల న్నపల్లె గ్రామా లలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.

**- వల్భాపూర్‌లో...**

నిర్వాహకులు జీడి వెంకటస్వామి, నలబాల రాకేష్, జీడి దేవేందర్ ఆధ్వర్యంలో ఈ ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా మహిళలు అందమైన ముగ్గులు వేయడంతో పాటు దేశ సరిహద్దుల్లో జవాన్లు రక్షణగా ఉండడం వంటి ముగ్గులు వేసి అందరినీ విశేషంగా ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో జీడి వెంకటస్వామి, నలుబాల రాజేష్, జీడి దేవేందర్, వడ్డేపల్లి రాజ గోపాల్, మారముల్లా అనిల్ కుమార్, బోరగల్ల రమేష్, మారముల్లా ప్రభు, వంతడుపుల శేఖర్, బుర్ర రాజేష్, మారముల్లా సురేష్‌లు పాల్గొన్నారు.

**- మల్లన్న పల్లెలో...**

సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరిం చుకొని మహిళలు అందమైన ముగ్గులు వేయ డంతో పాటు దేశ సరిహద్దుల్లో జవాన్లు రక్షణగా ఉండడం వంటి ముగ్గులు వేసి అందరిని విశే షంగా ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ ఆవుల తిరుపతి గ్రామం లో ఉన్న ప్రజల చేత రోడ్డు భద్రతకు సంబంధి చిన ప్రతిజ్ఞ చేయించడంతో పాటు రోడ్డు భద్రత కు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల కొండ సరోజన మధుకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మండల రాజు, మండల గట్టయ్య, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అప్పుల భారంతో ఆత్మహత్య

**సూర్య, గన్నేరువరం**

గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామానికి చెందిన సంఘం కుమారస్వామి (50) అప్పుల భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ అవసరాల నిమిత్తం కొంతమంది పరిచయస్తుల వద్ద అప్పులు తీసుకుని చికెన్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న కుమారస్వామి, అప్పులు తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు.ఈ క్రమంలో



శుక్రవారం ఉదయం ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని భార్య సంఘం వనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థలో విశ్వకర్మల పాత్ర కీలకం

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**




"విశ్వకర్మ బ్రాహ్మణులు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో కీలకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యం లోని కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం దాదాపు రూ.13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు.శుక్రవారం కరీం నగర్ లోని మొగ్దుంపూర్ లో విశ్వబ్రాహ్మణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖద్వార నిర్మాణ పనుల్లో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరై శంకుస్థాపన చేశారు. గత 11 సంవత్సరాల్లో భారత ప్రభుత్వం విశ్వకర్మ సమాజానికి చెందిన సంప్రదాయ వృత్తిదారుల సంక్షేమం, ఆర్థిక స్వావలం బన, నైపుణ్యాభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చించింద న్నారు. స్కిల్ ఇండియా, డీడీయూ జీకేవై వంటి కార్యక్రమాల ద్వారా విశ్వ కర్మలకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు బండి సంజయ్ 41 డివిజన్ వావిలాలపల్లిలో కరీంనగర్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అట్లాగే 46వ డివిజన్‌లో కేబీ బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ కార్పొరేటర్ బండారు వేణుతోపాటు స్థానిక బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం లేదు

**- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**

**సూర్య, కరీంనగర్**




కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకునే అధికారం లేదని, పార్టీ నియమ నిబంధనల ప్రకారమే అన్ని కార్యక్రమాలు జరుగుతాయని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ స్పష్టం చేశారు.డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకునే వారికి పార్టీ అధ్య క్షులే అధికారికంగా కండువా కప్పి ఆహ్వానిస్తారని తెలిపారు. పార్టీ సిద్ధాం తాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.కరీంనగర్ నగరపాలక సంస్థకు సంబంధించిన టికెట్ల కేటా యింపు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని,సీఎం,పీసీసీ అధ్యక్షులు, పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కమిటీ ఏర్పాటు చేసి సర్వే ఆధారంగా టికెట్లు నిర్ణయిస్తామని అన్నారు. టికెట్ ఖరారు అయిందని ప్రకటించే మాటలను నమ్మవద్దని సూచించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ జెండా బల్దియాపై ఎగరాలంటే అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి క్యాంప్ కార్యాలయంలో గురువారం సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహిం చారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి వేడు కలు ఉత్సాహంగా సాగాయి.ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో అలంకరించగా, సిబ్బంది పండుగ వాతావరణం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్య మైన పర్వదినమని తెలిపారు. వ్యవసాయం, ప్రకృతి, కుటుంబ బంధాల ప్రాధాన్యతను ఈ పండుగ ప్రతిబింబిస్తుందన్నారు.అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యో గుల మధ్య ఐక్యత మంచి వాతావరణం పెంపొందించేలా వేడుకలు నిర్వ హించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ప్రకృతి రమణీయం..అంజన్న ఆలయం...

# మల్లారెడ్డిపేట అంజన్న జాతర పోయోద్దామా...!

**- కోరిన కోరికలు తీర్చే భీముని మల్లారెడ్డిపేట అంజన్న... - కాకతీయుల అపురూప రాతి కట్టడం**

**- శ్రీ వీరాంజనేయ స్వామి క్షేత్రం - 9 అడుగుల ఏకశిలా విగ్రహం...**

**- వైభవంగా మాండవ్య నది తీరాన 18న మాఘ అమావాస్య జాతర..**

**సూర్య గంభీరావుపేట**

అద్దంలా మెరిసే బండలు చుట్టూ గుట్టలు పచ్చని పొలాలు పారే జలపాతం ప్రశాంతమైన వాతావరణం ఈ ప్రాంతమంతా పకృతి రమణీయం ఆధ్యాత్మిక శోభితం కు పెట్టింది పేరు. కాకతీయుల కళ వైభవాన్ని చాటే రెండంతస్తుల అపురూప రాతి కట్టడం. చారిత్రాత్మక ప్రాధాన్యాన్ని సొంతం చేసుకున్న దేవాలయం ఇది. ఇక ప్రత్యేక విశేషం ఏమిటంటే రాముని ఆంజనేయుని గుళ్ళు అభిముఖంగా ఉండడమే కాకుండా ఆ అనుమంతుని కంటి కాంతి కిరణాలు రాముని పాదాల్ని ఎల్లవేళలా స్పృశిం చేలా చేసిన ఆ తీరు మహాద్భుతం. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా పూజలందుకుంటున్నాడు. భక్తులకు స్వామి 9 అడుగుల ఏకశిల విగ్రహంలో అంజన్న దర్శనమిస్తాడు.

**- స్థల పురాణం.**

శ్రీ సీతారాములు ఆలయంతో పాటు వెంకటేశ్వర స్వామి శివ ఆలయాలు కూడా ఉన్నాయి. పూర్వం ఈ మూడు ఆలయాలను భక్తులు దర్శించుకుని రోజు పూజలు చేసేవారు. దేవుళ్లకు ఎంతో ప్రీతితో పలు రకాల నైవేద్యాలు తీసుకెళ్లేవారు. కానీ అక్కడ ఒక రాగి చెట్టు మీది ఉన్న బ్రహ్మ రాక్షసి ఆ ప్రసాదాలను స్వామికి సమర్పించకుండా ఆటంకాలు కలిగిస్తుండడంతో వారు ఎంతో ఆందోళనకు గురై.. ఒకరోజు రాత్రి రాముని ఆలయంలో నిద్రించారు. ఆ రాత్రి వారికి ఆంజనేయ స్వామి కలలో ప్రత్యక్షమై తాను సమీప గ్రామంలో ఉన్నానని తనను ఇక్కడకు తీసుకువచ్చి ప్రతిష్టించాలని చెప్పడంతో ఆ గ్రామస్తులంతా ఎడ్లబండ్లతో ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ తవ్వకాలు జరిపారు. సుందరాకారంలో 9 అడుగుల ఏకశిల





వీరాంజనేయ స్వామి విగ్రహం బయటపడింది. స్వామివారు కలలో చెప్పిన విధంగా కంటి ముందు సాక్షాత్కరించడంతో గ్రామస్తుల ఆనందానికి అంతులేదు. గ్రామ శివారులోకి విగ్రహం చేరుకోవడంతో రావి చెట్టుపై ఉన్న బ్రహ్మ రాక్షసి మంటల్లో కాలిపోయిందట. బ్రహ్మ రాక్షసిని హతం చేసిన వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని రాములోరి పాదాల ముందు ప్రతిష్ఠించారు.

**- ఎప్పటికీ ఎండిపోని కోనేరు.**

ఆలయం గుట్టపై ఉండటం వల్ల ఎగువ నుంచి వచ్చే నది రెండుగా చీలిపోయి ఆలయం ఎదుట మళ్లీ కలిసిపోతుంది. ఇరువైపులా ఉండే రెండు నదుల్లో నీరు ప్రవేశిస్తే ఆలయం ఉన్న ప్రదేశం దీపకల్పంలో కనిపిస్తుంది. మాండవ్య ముని తపస్సు చేయడం వల్ల ఈ నదికి మాండవ్య నది అని పేరు వచ్చింది. కాలక్రమేన మానేరు నదిగా మారిపోయింది. ఆలయంలోకి ఎటు నుండి వచ్చిన కాలు తడవాల్సిందే. ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ఎప్పటికీ ఎండిపోదు. కరువు వచ్చిన వర్షాలు కురవకపోయినా గుండంలో నీరు ఎండిపోదు. అందుచేత ఈ గుండంలోని జలాలను ఎంతో పవిత్రమైనవిగా భక్తులు భావిస్తారు. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున పెద్ద ఎత్తున జాతర సాగుతుంది. ఈ సంవత్సరం మాఘ అమావాస్య జాతర ఈనెల 18న జరుగుతుంది. ఈ జాతరకు కామారెడ్డి సిద్దిపేట సిరిసిల్ల మెదక్ వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. అదేవిధంగా శ్రీరామనవమి హనుమాన్ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు.

**భక్తుల కోరికలు తీర్చే పుణ్యక్షేత్రం...**



రావి చెట్టుకింద ఉన్న ఒక బండమీద కూర్చున్నా ,దాని తాకినా భక్తులకు శ్రీ వీరాంజనేయ స్వామి స్వయం గా మనసులో దర్శనమిచ్చి కోరిన కోర్కె తీరుస్తాడనే నమ్మకం .భక్తుల కోరికలు తీర్చే పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నది.

**- అజయ్ శర్మ, ఆలయ పూజారి.**

**మాఘమా అమావాస్య జాతరకు ఏర్పాట్లు..**



ప్రతి సంవత్సరం మాఘమా అమావస్య జాతర అత్యంత వైభోపేతంగా నిర్వహిం చబడుతుంది. జాతరకు ఉమ్మడి నిజాంబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నాం.

**- జక్కు నారాయణ ఆలయ కమిటీ చైర్మన్.**

## అక్రమ కట్టడాలపై చర్యలేవి సారు??

**- నోటీసులకే పరిమితం అవుతున్న అధికారుల చెర్యలు...**

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో అధికారుల పాలన అస్తవ్యస్తంగా మారింది. అధికారుల అలసత్వంతో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగిపోతున్నాయి. బఫర్ జోన్,రోడ్లను అక్రమదారులు కబ్జా చేసిన, నిబంధనలకు విరుద్ధంగా భవనాలను అక్రమ కట్టడాలు చేపట్టిన సంబంధిత అధికారులకు పట్టింపు లేకుండా పోతున్నదని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మండలంలో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలతో "అక్రమ నిర్మాణాలపై చేర్యాలవి?" అనే శీర్షికతో సూర్య నేటి దినపత్రిక ప్రచురించింది. కథనాలకు స్పందించిన అధికారులు సంబంధిత అక్రమ భవన నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. కాగా వాటిపై చెర్యలకు వెనుకాడిన అధికారుల పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతన పాలకవర్గం అండదండలతో ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## సూర్య దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్సై సందీప్ కుమార్

**సూర్య కొడిమ్యాల**

ప్రజా సమస్యల పరిష్కారంలో సూర్య దినపత్రిక ముందుంటుందని ఎస్సై సందీప్ కుమార్ అన్నారు గురువారం సూర్య 2026 క్యాలెండర్ ను కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పత్రిక రంగంలో సూర్య దినపత్రిక ది ప్రత్యేక ఓరవడి ఉందని అన్నారు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలని ప్రజల సమస్యలను వెలికి తీసి పరిష్కరం జరిగేలా వార్తలు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసి ఉపాధ్యక్షులు కొండూరి రాజేష్,మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,డబ్ల్యూ జె ఐ మండల అధ్యక్షులు బూర్ల రమేష్, కొండాపూర్ ఉప సర్పంచ్ రాజ్ కుమార్, సూర్య పత్రిక రిపోర్టర్ రేగుల కుమార్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లపై అభ్యర్థుల ఎదురు చూపు

**- మూడు నాలుగు వార్డులు చుట్టుకొస్తున్న నేతలు - ఆశావాహుల భవితవ్యం తేల్చనున్న రిజర్వేషన్లు**

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల కోసం ప్రధాన పార్టీల నేతల తో పాటు పలువురు ఆశావాహులు రిజర్వేషన్ల గండం దాటడానికి ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్నారు ఇటీవలనే జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఓటరు జాబితాలను సవరించి పూర్తిస్థాయి ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేశారు పట్టణంలో 34455 మంది ఓటర్లుగా గుర్తించారు 30 వార్డులలో విస్తరించి ఉన్న ఈ ఓటర్లు సగటున వార్డుకు 1150 మంది ఓటర్లుగా ఉన్నారు గత రెండు దఫాలుగా జమ్మికుంట మున్సిపాలిటీ లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించి అధికారంలో ఉంది కాగా 2003లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు దక్కించుకొని తన ప్రభావాన్ని చూపించింది ఇదే క్రమంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అనుగుణంగానే పట్టణ ఓటర్లు సైతం మద్దతు పలుకుతారన్న ఊహాగానాలతో జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఆశావాహులు అధిక సంఖ్యలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు 30 వార్డుల్లో సుమారు 60 మంది వరకు కాంగ్రెస్ నుండి పోటీ లో దిగడానికి సిద్ధమవుతున్నారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో సైతం 30 వార్డులలో అభ్యర్థులు పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నుండి కరీంనగర్ ఎంపీగా కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బండి సంజయ్ తో పాటు మాజీమంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో కూడా జమ్మికుంట మున్సిపాలిటీలో బిజెపి జండా ఎగరవేయడానికి కాషాయ దళాలు సిద్ధమవుతున్నాయి

**- రిజర్వేషన్లపై ఎదురుచూపు**

గతంలో గెలిచిన వారు ఓడిన వారు కూడా తమ తమ వార్డుల్లో తమకు అనుకూలంగా రిజర్వేషన్లు రావాలని కోరుకుంటూ ఉత్కంఠ భరితంగా ఎదురుచూస్తున్నారు ఓటర్ల జాబితా ఫైనల్ నోటిఫికేషన్ పూర్తి కావడంతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వార్డుల రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి 30 వార్డులలో ఎస్సీలు ఎస్టీలు బీసీలు మహిళలు పోను మిగతా వార్డులు జనరల్ కేటగిరి కింద కేటాయించనున్నారు వీటి కోసం ఆయా వర్గాల వారు ఎదురుచూస్తున్నారు తమకు పట్టున్న తమ వార్డులలో తన సామాజిక వర్గానికి అనుకూలంగా రిజర్వేషన్ ఉండాలని కోరుకుంటున్నారు ఇప్పటి వరకు రిజర్వేషన్లు ఖరారు కాకపోవడంతో అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉన్న మూడు నాలుగు వార్డులను చుట్టి వస్తున్నారు. తమకు ఎక్కడ అనుకూలిస్తే అక్కడ పోటీ చేయడానికి ఇప్పటినుండే ఆయా వార్డుల ప్రముఖులతో మంతనాలు కొనసాగిస్తున్నారు




శని ఆదివారాలలో రిజర్వేషన్లు ఖరారు అయ్యే సమాచారం ఉండడంతో పోటీ చేయడానికి ప్రధాన పార్టీల నుండి సిద్ధంగా ఉన్న ఆశావాహులందరూ ముందస్తుగా ప్రచారాన్ని కూడా ప్రారంభించారు రిజర్వేషన్లు అనుకూలిస్తే తాము బరిలో ఉంటామని తమకు మద్దతు తెలిపాలని వివిధ వర్గాల ప్రజలను కలసి విన్నవించుకుంటున్నారు.

# కాంగ్రెస్ పాలనలో మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు.

**- బీద మధ్యతరగతి ప్రజలకు వరం సీఎం సహాయ నిధి - వాడ వాడల అభివృద్ధి పనులు.**

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ - రాబోయే ఎన్నికల్లో తాను బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని పిలుపు**

**సూర్య, జగిత్యాల**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయనీ, రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల కు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని వాడవాడలా అభివృద్ధి పనులు చేపట్టినట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారు లకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 16 లక్షల 8వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జగిత్యాల రూరల్ మండల అంతర్గం గ్రామానికి చెందిన మహంకాళి అశ్విని మెదడు సంబంధిత వ్యాధి తో బాధపడుతూ శస్త్ర చికిత్స చేసుకొనే ఆర్థిక స్తోమత లేక ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలవగ స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 3 లక్షల ఎల్ ఓ సి నీ అశ్వినీ కి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి సహకారం తో జగిత్యాల పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ బ్యాంక్ నుండి అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయనీ, మొత్తం 8 ప్యాకేజీలలో ఒక ప్యాకేజీ టెండర్ సైతం పిలిచారనీ తెలిపారు. 204 భారీ వ్యయంతో 230 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అతి త్వరలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ భూమిపూజ చేస్తారని తెలిపారు.50 పడకలతో క్రిటికల్ కేర్ యూనిట్ పూర్తి అయిందనీ, త్వరలో ప్రారంభం అవుతుందని అన్నారు.పట్టణం అన్ని వార్డులలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయనీ ఎమ్మెల్యే తెలిపారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరమని, ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ ఆసుపత్రిలలో గుండె చికిత్సలు సైతం పేదలకు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు ఎమ్మెల్యే. ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయనీ, ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తాను బలపరిచే అభ్యర్థుల ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎల్లారెడ్డి, బాలే శంకర్,తాజా మాజీ కౌన్సిలర్ లు క్యాదాసు నవీన్, బాలే శంకర్, చుక్క నవీన్, కూసరి అనిల్, బొడ్ల రాజు ,తోట మల్లికార్జున్, గుర్రం రాము, గుమ్ముల అంజయ్య, తిరుమలయ్య, ధూమాల రాజ్ కుమార్, గౌస్, మహేష్, శేఖర్ ,పట్టణ నాయకులు,యూత్ నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బిజెపి విజయంపై సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి, మిత్రపక్షాల కూటమి ఘన విజయం సాధించడం పట్ల శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశవ్యాప్తంగా అన్ని రకాల ఎన్నికల్లో విజయం సాధిస్తుందని అన్నారు. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కూడా బిజెపి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్లు పైళ్ళ వెంకటరెడ్డి, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదం సంభవిస్తే 'గోల్డెన్ అవర్' కీలకం

**- ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి**

**- మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రోడ్డుప్రమాదం జరిగినపుడు 'గోల్డెన్ అవర్' అనేది కీలకమైన సమయమని మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ అన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లోని వీటీసీ ట్రైనింగ్ సెంటర్ లో మండల స్థాయి ప్రభుత్వ అధికారులకు ఆరైవ్ ఆలైవ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ గోల్డెన్ అవర్ అనేది ప్రమాదం తర్వాత మొదటి గంట అని, ఇది చాలా కీలకమైన సమయం అని ఈ సమయంలో అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తోడ్పడాలన్నారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటుబెల్టు తప్పకుండా పెట్టుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, సీట్‌బెల్ట్ వాడకపోవడం, అతివేగం, ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్, ఎస్సైలు తాడవేణి శ్రీనివాస్, పురుషోత్తం దివ్య , మండల పరిషత్ సూపర్డెంట్ ఉమేష్, అర్జి-3 సెక్యూరిటీ అధికారి షబిరుద్దీన్, వీటిసి మేనేజర్ సుజిత్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**- సురక్షితంగా ఇంటికి చేరుకోవాలి సీఐ బి. రాజు**

**సూర్య, ముత్తారం**



ప్రభుత్వ కార్యాలయాల్లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు. రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో అవగాహన సదస్సు నేపథ్యంలో ముత్తారం తహాశీల్దార్ కార్యాలయంలో మంథని సీఐ బి. రాజు, ముత్తారం ఎస్ఐ ముత్తారం ఎన్. రవి కుమార్ లు కలిసి రోడ్డు భద్రత అవగాహన సదస్సు (ఖతీతీఅజవ ఖశ్రీఅజవ) 'సురక్షితంగా చేరుకోండి' అనే కార్యక్రమాన్ని పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఇట్టి కార్యక్రమానికి తహాశీల్దార్ కార్యాలయంలోని, మండల పరిషత్ కార్యాలయంలోని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని, బ్యాంక్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మంథని సీఐ బి. రాజు, ముత్తారం ఎస్సై ఎన్. రవి కుమార్ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రభుత్వ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, "ూ==×ఎజు ూూ×ఎజు" లక్ష్యంగా ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు వాహనాలపై వచ్చిపోయే సమయంలో పైన చూపబడిన రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో ప్రభుత్వ కార్యాలయాల్లో రోడ్డు భద్రతపై అవగాహన మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీఓ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా నుంచి ఫీచర్డ్ ఆర్టిస్ట్ గా ఆహ్వానం

**- దేశం నుంచి ఒకే ఒక్కడు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ కు అమెరికా నుంచి ఫీచర్డ్ ఆర్టిస్ట్ గా ఆహ్వానం లభించింది. ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫ్లోరిడా నగరంలో ఫిబ్రవరి-21, 22 తేదీల్లో జరిగే లేక్ వర్త్ బీచ్ స్ట్రీట్ పెయింటింగ్ ఫెస్టివల్ లో దేశం తరపున కృష్ణ ఒక్కరే పాల్గొననున్నారు. నిర్వాహకులు తనను ఫీచర్డ్ ఆర్టిస్ట్ గుర్తించి, ఆహ్వానించినందుకు, దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం వచ్చినందుకు కృష్ణ గర్వంగా ఉందని తెలిపారు. మన దేశంలో త్రీడి ఆర్ట్ ని నేర్పించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని కృష్ణ తెలిపారు.

## ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు సర్పంచులకు శిక్షణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని సర్పంచులకు ఈ నెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పెద్దపల్లి లో శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో సాధినేని ప్రియాంక తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని మదర్ థెరిసా కాలేజీ నందు ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజుల పాటు శిక్షణ, రెసిడెన్షియల్ తరగతులను నిర్వహించడం జరుగుతుందని, కావున ఆయా సర్పంచులు ఐదు రోజుల పాటు సరిపడే తమ దుస్తులను తీసుకెళ్లాలని సూచించారు. ఈ శిక్షణా తరగతుల్లో పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించడం, వివిధ పథకాల యొక్క మార్గదర్శకం వివరించడం జరుగుతుందని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రపంచంలో పాత్ర పై కీలక సూచనలు చేయడం జరుగుతుందని ఈ శిక్షణా కార్యక్రమంలో కమాన్ పూర్ మండలంలోని సర్పంచులు తప్పకుండా హాజరు కావాలని ఆమె సూచించారు.

## పద్మశాలీలు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

**సూర్య, రాయికల్**



పద్మశాలీలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లు మోర హన్మాండ్లు,భోగ శ్రావణి అన్నారు.శుక్రవారం రాయికల్ పోపా ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం లో 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొక్కుల రాజేష్, రాయికల్ మండల పోపా సంఘం అధ్యక్షులు దాసరి రామస్వామి,పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,మండల అధ్యక్షులు గాజంగి అశోక్,మండల ప్రధాన కార్యదర్శి దాసరి గంగాధర్,కోశాధికారి ఆడెపు నరసయ్య,పోపా ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేష్,కోశాధికారి దాసరి కృష్ణ హరి, మహిళ ఉపాధ్యక్షురాలు మాచర్ల స్వప్న, సంయుక్త కార్యదర్శి సింగని రాందాస్, ప్రచార కార్యదర్శి ఉష కోలా రాము,కార్యవర్గ సభ్యులు కడకుంట్ల జగదీశ్వర్, యూత్ అధ్యక్షులు సామల్ల సతీష్,మహిళా సంఘం కార్యదర్శి కస్తూరి కృష్ణవేణి,సభ్యులు చిలివేరి విజయ్,కస్తూరి శివానందం,కడకుంట్ల అభయ్ రాజ్,తాటిపాముల శ్యాంసుందర్, రమేష్,సామల రాజ్ కిరణ్,సింగని నరేష్ ,ఉడుత రమేష్ పాల్గొన్నారు.

## మాజీ సైనికునికి ఘన సన్మానం

**సూర్య, మేడిపల్లి**

సైనిక దినోత్సవం పురస్కరించుకొని మేడిపల్లి మండల కేంద్రంలో ఏసీపీ అవల్దార్ గా 17 సంవత్సరాలు జమ్ము కాశ్మీర్ బార్డర్ లో సేవలందించిన మెట్టు ప్రకాష్ ను ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్ మాట్లాడుతూ నేడు మనదేశంలోని ప్రజలందరూ క్షేమంగా నిద్రపోతున్నారంటే మన దేశం సరిహద్దులలో సైనికులు మంచు గడ్డలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి నిరంతరం కాపలా ఉంటూ మన దేశానికి రక్షణ కవచంగా ఉండటం వల్లనే నిరంతరం మనం రక్షింపబడుతున్నామని అన్నారు. కెసిపి హవల్దార్ మెట్టు ప్రకాష్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు నా దేశానికి సేవ చేసే అదృష్టం లభించినందుకు గర్వపడుతున్నానని అన్నాడు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ధూమల ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ లు మామిడి ఆంజనేయులు, నీలగిరి ప్రవీణ్ రావ్, సహాయ కార్యదర్శి ఎండి రహీం, కోశాధికారి అందే అశోక్ కుమార్, గౌరవ అధ్యక్షులు చింతకింది లక్ష్మీపతి, ముఖ్య సలహాదారులు ఎండి రఫీ, వజ్రలింగం, కార్యవర్గ సభ్యులు జంగిలి గంగ నరసయ్య, పాలెపు రమేష్, ధూమాల అనిల్, ఎలుమలపల్లి చిరంజీవి, కోటూరు వేణు, పల్లికొండ సాయికుమార్ లు పాల్గొన్నారు.

## గ్రామంలో చెత్త చెదారం లేకుండా చూడాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చూడాలి అని గ్రామ పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ పల్లె మాధవి నారాయణ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో మురికి కాలువల చెత్త పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు మురికి కాలువల్లో చెత్తా చెదారం వేయకుండా తమ ఇండ్ల వద్ద పెట్టుకొని ట్రాక్టర్ వచ్చిన సమయంలో వేయాలని సూచించారు. తమ ఇండ్ల పరిసరాల్లో చెత్త లేకుండా చూసుకోవాలని అలాగే ఇండ్ల వద్ద మురికి నీరు నిలవకుండా చూసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సైతం ఎప్పటికప్పుడు గ్రామంలో మురికి కాలువల శుభ్రపరచాలని పేర్కొన్నారు. ఆమె వెంట గ్రామ కార్యదర్శి సూదిరెడ్డి ప్రవళిక ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ కి ఘన విజయాలు-11 అవార్డులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్-8 ఆధ్వర్యంలో బొంతకుంటపల్లి లోని ఫోటో ఫామ్-- విజయ ఫంక్షన్ హాల్‌లో రీజియన్ చైర్‌పర్సన్ లయన్ రేకులపల్లి శశాంక నేతృత్వంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి హోస్ట్ క్లబ్‌గా రీజియన్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్ "ఆర్ట్ ఆఫ్ పేరెంటింగు అంశంపై లయన్స్ కుటుంబాలు, పిల్లల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలను ఇతరులతో పోల్చకూడదు, విలువలు నేర్పాలి, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి, భోజనం సమయంలో టీవీ చూడకూడదు, బెడ్‌రూమ్‌లో సెల్‌ఫోన్ వాడకూడదు వంటి ముఖ్యమైన అంశాలను




స్పష్టంగా వివరించారు.అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ 114 సేవా కార్యక్రమాలు నిర్వహించి, రీజియన్‌లోని 7 క్లబ్బులలో లిరెండవ అత్యుత్తమ క్లబ్‌గానిలిచి 2వ ఉత్తమ క్లబ్ ఆఫ్ ది రీజియన్ అవార్డు గెలుచుకుంది.క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ కు ఉత్తమ అధ్యక్షుడు, కార్యదర్శి లయన్ అబ్బు కేశవ రెడ్డి కు ఉత్తమ కార్యదర్శి అవార్డులు లభించాయి.

మొత్తం 11 కేటగిరీలలో క్లబ్‌కు అవార్డులు లభించాయి. మొదటి బహుమతులు ఉత్తమ అవసర ఆధారిత సేవా కార్యక్రమాలు, ఉత్తమ పర్యావరణ సేవా కార్యక్రమాలు, ఉత్తమ ప్రతిష్ట నిర్మాణ కార్యక్రమాలు, రెండవ బహుమతులు ఉత్తమ విజన్ కార్యక్రమాలు, ఉత్తమ బాల క్యాన్సర్ సేవా కార్యక్రమాలు, ఉత్తమ లయన్స్ క్లబ్, మూడవ బహుమతులు ఉత్తమ మధుమేహ శిబిరం, యువజన కార్యక్రమాలు, ఉత్తమ ఆకలి నివారణ కేటగిరీలో అవార్డు లు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సంద్ర సుధీర్, లయన్స్ క్లబ్ పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## మహారాష్ట్ర మున్సిపల్ గెలుపుపై బీజేపీ సంబరాలు

**సూర్య, జమ్మికుంట**



మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నికలలో మొత్తం 227 మున్సిపాలిటీలకు గాను 150 పైగా మున్సిపాలిటీలను బిజెపి పార్టీ కైవసం చేసుకుందని, బిజెపి పార్టీ అత్యధిక సంఖ్యలో మున్సిపాలిటీల గెలుపును హర్షిస్తూ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, స్వీట్ పంపిణీ చేశారు, ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో ఏ ఎన్నిక జరిగిన ప్రజలు బిజెపి పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. రేపు తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివృద్ధిని చూసి, కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే మున్సిపాలిటీలు అభివృద్ధి చెందుతాయని, అవినీతి రహిత పాలన బిజెపి పార్టీకి మాత్రమే సాధ్యం కాబట్టి జమ్మికుంట మున్సిపాలిటీ ప్రజలు బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, రాజేష్ ఠాకుర్, బచ్చు శివన్న, పల్లెపు రవి, ఇటుకాల స్వరూప, నిరూపరాణి, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఈశ్వర్, పత్తి జనార్ధన్ రెడ్డి, ఆకుల పోచయ్య, తిరుపతి, పొనగంటి రవి, గుర్రం పరుశురాం, గట్టు రాకేష్, ఆవాంచ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుడు కళాధర్ రెడ్డి మృతి తీరని లోటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారుడు కదారి కళాధర్ రెడ్డి మృతి తీరని లోటని పలువురు తెలంగాణ ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేశారు.రామగిరి పాఠశాల నిర్వాహకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నివేదిక కన్వీనర్ విద్యావంతుల వేదిక కన్వీనర్ తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి సెంటినరీ కాలనీ నివాసి అయిన కదారి కళాధర్ రెడ్డి అంత్యక్రియలు సిరిసిల్ల నియోజకవర్గం ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపురం గ్రామంలో గురువారం సాయంత్రం జరిగాయి. తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పొతు జ్యోతి రెడ్డి తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం తెలంగాణ ఉద్యమ కళాకారులు చిట్యాల యాకుబ్, అబ్బు కేశవరెడ్డి, గంట వెంకటరమణారెడ్డి, మొలుమూరి శ్రీనివాస్, కాటం సత్యం, అసం తిరుపతి, బత్తుల శంకర్, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కంకంటి శ్రీనివాస్, తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు పోరెడ్డి వెంకన్న, పాలిటెక్నిక్ కాలేజ్ సిబ్బంది ఎర్రం శ్రీధర్, చెలుకల జవహర్, ఫారెస్ట్ సూపర్వైజర్ ఎండి.యాసిన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కధార కళాధర్ రెడ్డికి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొని వారి అభిమానాన్ని చాటుకున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఉపాధ్యక్షులు అయిన కళాధర్ రెడ్డి మృతి ఈ ప్రాంతానికి తీరని లోటని అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, మేకల శరణ్య, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి, ఉప సర్పంచ్ బాద్రపు ప్రశాంత్-ప్రవలిక, వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణితేజ లు సంతాపం వెళ్లబుచ్చారు.

## యువత చదువులో రాణించాలి

### - సర్పంచ్ సునీత వెంకటేష్

**సూర్య వెల్గటూర్**



యువత చదువులో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కిషన్రావుపేట గ్రామ సర్పంచ్ కుమ్మరి సునీత వెంకటేష్ అన్నారు.గ్రామానికి చెందిన మెరుగు లచయ్య కుమారుడు మెరుగు సాగర్ ఇటీవల బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఉద్యోగం సాధించగా శుక్రవారం సర్పంచ్ సునీత వెంకటేష్ ,పాలకవర్గం జిపి భవనంలో సాగర్ శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు మద్యానికి,గంజాయికి,చెడు వ్యసనాలకు బానిస కాకుండా భవిష్యత్ లో ఉన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా సాగర్ ను అభినందించారు.పంచాయతీ సెక్రటరీ క్రిష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ ఆల్గునూరి సతీశ్, వార్డు సభ్యులు ఎట్టశీ నర్సయ్య,ఇసనవేని నగేష్,ఆలయ కమిటీ చైర్మన్ అజయ్,మాజీ సర్పంచ్ కొమురయ్య, మొకేనపల్లి బాబు,కల్లు నారాయణ, గౌరు సతీష్,కీకల అధిత్య, మెరుగు కుమార్,మొకేనపల్లి సాగర్,సత్తయ్య,రఘు,రిషి,మహేందర్,నర్సయ్య తదితరులు పాల్గోన్నారు.

## రైతుల కోరిక మేరకు అభివృద్ధి అనులు

**సూర్య వెల్గటూర్**




జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి సర్పంచ్ జక్కుల ఆమని మహేష్ రైతుల కోరిక మేరకు గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించారు. కస్తూరిభా పాఠశాల నుండి పోచమ్మ ఆలయం వరకు,గ్రామ చెరువుకట్ట పై ఉన్న పిచ్చి మొక్క లు, తుమ్మ చెట్లను జె సీబీ సహాయం తో శుక్రవారం తొలగించారు.ఏళ్ళ తరబడి ఉన్న సమస్యను పరిష్కరించడం తో గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల ఆమని మహేష్,ఉపసర్పంచ్ జక్కుల చందు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందజేసిన సర్పంచ్ గడ్డం రమాదేవి.

### - మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన క్రీడాకారులు..

**సూర్య చిగురుమామిడి**



చిరుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలో యువ క్రీడాకారులకు రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు యువత అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో పంపిణీ చేసిన క్రికెట్ కిట్టును ఓగులాపూర్ గ్రామంలోని యువ క్రీడాకారులకు ఆ గ్రామ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎంద్రా అనిల్ కుమార్ శుక్రవారం అందజేశారు.యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్న మంత్రి లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ఫోన్లతో కుస్తీ పడకుండా క్రీడల్లో పాల్గొనాలని చెప్పారు.తమకు క్రికెట్ కిట్టును అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు క్రీడాకారులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జెల్ల శ్రీనివాస్,బద్దం టింకు,నాయకులు బద్దం నారాయణరెడ్డి,బద్దం అనంతరెడ్డి, బద్దం సుధాకర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దపల్లి రాము,తాటి పెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్డీఏ కూటమి విజయం పట్ల నాయకుల సంబరాలు

**సూర్య,రాయికల్**



మహారాష్ట్రలో జరిగినటువంటి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఎన్డీఏ కూటమి విజయకేతన ఎగిరేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి హాజరై మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఎగురావేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి,మండల నాయకులు కునారపు భూమేష్,కడార్ల శ్రీనివాస్,మచ్చ నారాయణ,వాసం రామ,బన్న సంజీవ్,సమల్ల సతీష్,అల్లె నర్సయ్య, పట్టణ పదాధికారులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కల్లు బుంగలు ధ్వంసం...నెల పాలైన తెల్ల కల్లు

### - నష్టపోయిన గీత కార్మికులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండలంలోని గుండారం శివారులోని బండల వాగు సమీపంలోని గీత కార్మికులకు చెందిన ఈత చెట్లుకు కట్టిన కల్లు బుంగలను ఇనుప రాడుతో రంధ్రాలు చేసి ధ్వంసం చేశారని గీతా కార్మికులు తెలిపారు. శుక్రవారం ఉదయం గీతా కార్మికులు కల్లు తీయడానికి ఈత వనం లోకి వెళ్లి చూడగా ఈత చెట్లకు కట్టిన బుంగలు రంధ్రాలతో పాటు కుండలు పగిలిపోయి ఉన్నాయని, గుండారం గీతా కార్మిక సోసైటిలో గ్రామానికి చెందిన సుమారు 30 మంది గీతా కార్మికలు ఈత వనాలతో ఉపాధి పొందుతున్నామని గ్రామానికి చెందిన కనుకయ్య అనే వ్యక్తి కల్లు బుంగలను ధ్వంసం చేశాడని గీతా కార్మికులు ఆరోపించారు. కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్, మంథని ఎక్సైజ్ కార్యాలయం లో ఫిర్యాదు చేసినట్లు గీతా కార్మికులు తెలిపారు.

## సమ్మక్క-సారలమ్మల వద్ద ఫ్లోరింగ్ పనులు ప్రారంభం.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దల వద్ద ఫ్లోరింగ్ పనులను స్థానిక సర్పంచ్ జంగిలి పోచాలు, జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ పనులను ప్రారంభించారు. ఈనెల 27 నుంచి ప్రారంభమయ్యే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల మరి ప్రాంగణంలో సిమెంట్ తో పూర్తి స్థాయిలో ఫ్లోరింగ్ చేశారు. శుక్రవారం బోరింగ్ పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యులు బొడ్డు రవి, దమెర దేవయ్య, వైస్ చైర్మన్ జంగిలి కనకయ్య, అరిసె ఎల్లయ్య, బోయిని బాలు, పిడుగు స్వామి, దండే పెద్ద సదయ్య, దండే కనుక రత్నం, వడ్లకొండ శ్రీనివాస్, వడ్లకొండ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో ఘనంగా గోదాదేవి రథయాత్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 700 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, పాలకమండలి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదాదేవి కళ్యాణానికి కల్వచర్లలోని భక్తజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం నృత్య కళాకారులతో నృత్య ప్రదర్శన జరిపించారు. కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి గోదాదేవి కళ్యాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కల్వచర్ల గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు, కల్వచర్ల ప్రజలందరికీ పేరుపేరున ఆలయ కమిటీ చైర్మన్ రేండ్ల కుమారస్వామి ధన్యవాదాలు తెలిపారు.

# ఊరికెళ్లున్నారా జర ఇల్లు భద్రం...గ్రామాల్లో పోలీసుల ప్రచారం

## - గ్రామాలలో మైక్ ద్వారా అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**

పండుగలలో, సెలవులలో ఊరికెళ్లున్నారా జర ఇల్లు భద్రం అని గ్రామాలలో రామగిరి పోలీసులు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆటో కు మైక్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆదేశాలతో మంథని సీఐ రాజు, రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం జరుగుతుంది. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్లు ఏర్పాటు చేసుకోవడం మంచిదని, మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం కానీ, డిజిటల్ లాకింగ్ సిస్టం అమర్చుకోవాలని,బీరువా తాళాలు ఇంటిలో బెడ్ కిందకాని, బట్టల కిందకాని పెట్టకుండా, వెంట తీసుకువెళ్ళాలని, తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా మీ గ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వాలని, ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, అభరణాలు,



డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి, లేదా వెంట తీసుకువెళ్లాలి తప్ప పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని, మీ వాహానాలను ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోండి. ద్విచక్ర వాహానాలకు తప్పనిసరిగా చైన్తో లాక్ వెయ్యడం మంచిది, ఇంటి గేటుకు తాళం వేయకండి. తాళం వేస్తే ఇంటిలో ఎవరు లేరని దొంగలు గుర్తిస్తారని, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మేన్/ సెక్యూరిటీ గార్డ్/సర్వెంట్ గా నియమించుకోవాలని, మీ ఇంట్లో మీ స్వీయ రక్షణకై 15 రోజుల స్టోరేజ్ కలిగి వున్న రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ప్రత్యేక్షంగా చూసుకోవచ్చు, సెక్యూరిటీ సర్వే లైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఊరు వెళు తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్ ప్లాన్స్ ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దని, ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం న్యూస్ పేపర్స్ పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని, డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేట్లు ఎత్తుకెళ్లింది దొంగలేనా?

## - గుత్తేదారు ఆటోలో తీసుకు వెళ్లినట్లు వెల్లువెత్తుతున్న ఆరోపణలు??

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత గేట్లు,పశువులు లోనికి రాకుండా ఏర్పాటు చేసిన ఇనుప ట్రాక్ ఎత్తుకెళ్లింది గుర్తు తెలియని దొంగలేనా? గుత్తేదారు తీసుకువెళ్లాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరి గోడ ఎత్తు పెంచడానికి,రెండు నూతన గేట్లు,ఇతర పనులకు రూ.8 లక్షల నిధులు మంజూరు కాగా విరిగిపోయిన పాత గేట్లను తొలగించారు.పాఠశాలకు చెందిన భవన మరమ్మతులకు రూ.5 లక్షలు నిధులు మంజూరు కాగా పనులు పూర్తి చేశారు.తొలగించిన తలుపులు,కిటికీలు, దర్వాజలు ఏమైనవని క్రీడాకారులు,వాకర్స్ ప్రశ్నిస్తున్నారు. అంతకుముందు పాఠశాల తరగతి గదుల చుట్టూ రూ.20 లక్షల నిధులతో ప్రహరీ నిర్మించగా అప్పుడు తొలగించిన ఇనుప గేటు,కంచె ఇనుప పోల్లు కూడా కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో మొత్తం 33 లక్షల నిధుల పనులను దక్కించుకున్న గుత్తేదారు ఒక్కడే. పాత సామాగ్రి విలువ సుమారు రూ.1లక్ష దాటి ఉంటుంది.




ఈ విషయమై పాఠశాల హెడ్మాస్టర్ ను వివరణ కోరగా ఆ పని చేసిన గుత్తేదారును తెలుసుకొని చెప్తా,సంక్రాంతి సెలవులు కావడంతో నాకు సమాచారం తెలవదని సమాధానం ఇచ్చారు. మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందించాలని ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే విజయరమణారావు.రూ.33 లక్షలు నిధులు మంజూరు చేయిస్తే ప్రభుత్వ ఆస్తులపై నిర్లక్ష్యం వహిస్తున్న గుత్తేదారు, అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు.గుత్తేదారు తొలగించిన గేట్లు,గ్రిల్స్,ఇనుప పోల్లు,తలుపులు కిటికీలు, పాత బోర్డులు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అప్పగించకుండా ఇంటికి తీసుకు వెళ్లడానికే ఎత్తుగడవేశాడని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ పాఠకుల అనూష పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల పక్కన ఉన్న హోటల్ నుండి కరెంటు తీసుకొని మిషన్ సహాయంతో కట్ చేసుకుని ఆటోలో తరలించింది ముమ్మాటికి గుత్తేదారు పనేనని పోలీసుల విచారణలో తేలితే అతనిపై చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాఠకుల అనిల్ డిమాండ్ చేశారు.

# సమ్మక్క జాతర పనులు ప్రారంభం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి హుస్సేన్ మియా వాగు ఒడ్డున వెలిసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పనులను మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, సర్పంచ్ ఆరెల్లి రమేష్ జాతర పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామంలోని హుస్సేన్ మియా వాగు ఒడ్డున గత 45 సంవత్సరాల నుండి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నామని ఈనెల 28,29, 30 తేదీల్లో నిర్వహించే బోయే సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, నీటి వసతి, బస్సు రోడ్డు సౌకర్యం తదితర ఏర్పాట్లు చేస్తామన్నారు. పెద్దరాతుపల్లి, మీర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతరలకు వెళ్లే రహదారులకు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రెండు కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయించి బీటి రోడ్డు నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. వచ్చే సమ్మక్క సారక్క జాతర వరకు పెగడపల్లి ఎస్సీ కాలనీ నుండి సమ్మక్క గద్దల మీదుగా మంగపేట బిటి రోడ్డు వరకు ఎమ్మెల్యే బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేపిస్తునట్ల వారు తెలిపారు.సమ్మక్క సారక్క జాతర వచ్చే భక్తులకు కోసం రహదారిలు నిర్మాణం చేస్తున్న ఎమ్మెల్యే కు ప్రతేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోడుగు రాజకొంరయ్య, సుమకం



మల్లారెడ్డి, చలిగంటి రాంచంద్రం, అయిత శ్రీనివాస్, కొండా శ్రీనివాస్, ఈర్ల శ్రీనివాస్, పెంట రాజేశం, వీరగోని సదయ్య ,జంగా రమణారెడ్డి, తూడి సదయ్య, కోటగిరి మహేందర్, బూర్ల తిరుపతి, గుడిపాటి మనోహర్ రెడ్డి, నూనెటి కుమార్,జంగా స్వామి రెడ్డి, నవీన్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయి.

## - టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేసిన సర్పంచ్ సంపత్ రెడ్డి.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన రెడ్డి ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు మల్లారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ గత మూడు రోజులపాటు ఉత్సాహంగా ఉల్లాసంగా ముగిసింది. క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయని శుక్రవారం లంబాడి పల్లె సర్పంచ్ కాటన్ సంపత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజం అని ఓడిన క్రీడాకారులు నిరుత్సాహ పడవద్దని అన్నారు.అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,స్పాన్సర్ పోటు మల్లారెడ్డిలు బహుమతులను అందజేసి అభినందించారు.టోర్నమెంట్ కు సహకరించిన పోటు మల్లారెడ్డిని, సర్పంచ్ సంపత్ రెడ్డిని క్రీడాకారులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్,టోర్నమెంట్ ఆర్గనైజర్లు బండారుపల్లి రమేష్,నాయకపు రవితేజ,నాయకులు పింగిలి సంపత్ రెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,కాటం రవీందర్ రెడ్డి,హనుమాన్ల రాజిరెడ్డి,బండారుపల్లి రాజు,మంద నాగరాజు,పెద్ద ఎత్తున యువత,క్రీడాకారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీ

**సూర్య మేడిపల్లి**



- మేడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజు సీఎం కప్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రామ సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, మండల విద్యాధికారి ఆకుల లక్ష్మి నరసయ్య, జిల్లా క్రీడా అధికారి రవికుమార్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పుష్పలత, ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, పవన్ కుమార్, శ్యాంసుందర్, అశోక్ కుమార్ లు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మకిలి దాసు మాట్లాడుతూ భారతదేశ ఒలంపిక్ లో మెడల్ సాధించాలంటే గ్రామస్థాయి నుంచి విద్యార్థులను ప్రోత్సహించాలని, గ్రామస్థాయిలోనే క్రీడాభివృద్ధి జరగాలని అన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల**



కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, కోరుట్ల మండలానికి సంబంధించిన 159,18,444/-ఒక కోటి యాభై తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలపై నాలుగు రూపాయల విలువగల 159 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించినారు.బిఆర్ఎస్ నాయకులు గడ్డం మధు బాబా నగేష్ అతిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, బదిలీలు చేపట్టాలని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఎం. రఘునందన్ రావు కు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్లుగా, సీనియర్ అసిస్టెంట్లకు ఏసిటిఓ గా వెంటనే ప్రమోషన్లు కల్పించాలని అన్నారు. ఇటీవల ఏసిటిఓ నుండి డిసిటిఓ గా ప్రమోషన్లు కల్పించిన అన్ని ఖాళీలలో వెంటనే సీనియర్ అసిస్టెంట్లకు ఏసిటిఓ ప్రమోషన్ లు ఇవ్వాలన్నారు. కాలేశ్వరం జోన్ లో నూతనముగా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఖజానాకు ఖమ్మం జిల్లాలో ఎక్కువ రెవెన్యూ ఉన్నందున, అక్కడ జాయింట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని వెంటనే మంజూరు చేయాలని అన్నారు.

# జిల్లాలో 90 శాతం మామిడి తోటల్లో పూతలు

**- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యాం ప్రసాద్**

సూర్య జగిత్యాల ప్రతినిధి



జిల్లాలో దాదాపు 90శాతం మామిడి తోటలలో పూత రావడం జరిగింది అని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మల్యాల మండలాల్లో మామిడి తోటలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత కొంత తగ్గడం వలన పూత మొత్తం విచ్చుకుని తెల్ల పూత దశకు చేరుకుందని తెలిపారు. చాలా మంది రైతులు పూత రావడం జరిగింది అని పలధికరణ చెందడం లేదని దిగులు చెందు తుందన్నారు. కాబట్టి రైతులు ఓపిక తో ఎదురు చూసి వీలు అయితే తేనెటీగలను తోటలలో పెంపకం చేపట్టడం ద్వారా అధిక మొత్తంలో పలధికరణ పొందవచ్చు అని తెలిపారు. రైతులు ఇది వరకే తేనె మంచు పురుగు నివారణ కొరకు సస్యరక్షణ చర్యలు చేపట్టడం జరిగింది కావున గతం తో పోలిస్తే ఈ సంవత్సరం తేనె మంచు పురుగు ఉధృతి తక్కువగా ఉందని, ఈ సమయంలో ఎలాంటి పురుగు మందులు స్ప్రే చేయకూడదని తెలుపుతూ స్ప్రే చేసినచో పూత రాలిపోయే అవకాశం ఉందని తెలిపారు. పూత తక్కువ వచ్చిన తోటలలో పలదీకరణ కొరకు స్ప్రే చేయాలనుకుంటే పొటాషియం నైట్రేట్ ఊ బోరాన్ కలిపి తక్కువ ప్రెషర్ తో లేదా పొగ రూపంలో స్ప్రే చేసుకోవాలి వీలు అయినంత వరకు అధిక పూత వచ్చిన తోటలలో ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఉండడం ఉత్తమం అని తెలిపారు. అదేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా తేనెటీగల పెంపకం కొరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు తేనెటీగలు తోటలలో పెంచు కోవడం వలన అధిక మొత్తంలో పలదీకరణ చెందడంతో పాటు రైతుల కు తేనె ద్వారా అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. వీటికి గాను తేనెటీగలు సరఫరా చేసే కంపెనీలు, తేనె కొనుగోలు చేసే కంపెనీ లు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు ఈ పథకం లో ఒక్కో రైతుకు గరిష్టంగా 50 పెట్టెలు తేనేటిగలపై 1,20,000/- వరకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. దీనితో పాటు మామిడి కాయలపై తేనె మంచు పురుగు, దోమ, తామర పురుగులు, సొన కారుట, మసి మంగు తెగులు నివారణకు 50% రాయితీ పై ఫ్రూట్ కవర్లు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఒక్కో ఫ్రూట్ కవర్ ధర 2/- ఉంటుందని రైతులు కావలసినన్ని కవర్లు కొనుగోలు చేసుకొని దరఖాస్తు తో పాటు బిల్ సమర్పించినచో ఒక్కో ఫ్రూట్ కవర్ కు గాను రూ 1/- చొప్పున రైతు ఖాతాలో జమచేయబడునని తెలిపారు. జిల్లాలోని రైతులు అందరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని అధిక మరియు నాణ్యమైన దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రవ ుంలో హెచ్ ఈ వో అనిల్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**- ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశం**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జగిత్యాలలో ఇసుక బజార్**

**- నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

సూర్య ధర్మపురి:



లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ధర్మపురి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై జగిత్యాల ప్రాంతంలో ప్రభుత్వ ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలనీ అధికారులను ఆదేశించారు.ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు.గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి, మెప్మా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ధర్మపురి పట్టణ కేంద్రంలోని పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, హౌసింగ్ డిఈ భాస్కర్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడివో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆరేళ్లు గడుస్తున్నా ఆశించిన అభివృద్ధి జరగలేదు

**- రాయికల్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగర**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణి**

సూర్య, రాయికల్



రాయికల్ మున్సిపల్ ఏర్పడి ఆరు సంవత్సరాలు గడుస్తున్నా ఆశించిన అభివృద్ధి జరగలేదని,ప్రజలకు కనీస అవసరాలైన వీధి దీపాలు,తాగునీరు,డ్రైనేజీ వ్యవస్థ అందించడంలో కూడా ప్రస్తుత పాలకులు విఫలమయ్యారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి అన్నారు.రాయికల్ పట్టణంలోని స్థానిక వి.ఎస్. గార్డెన్స్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల మనకు రావలసిన అగ్నిమాపక కేంద్రం ని వేరే నియోజకవర్గానికి తరలించినప్పుడు ఇక్కడి నాయకులు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.అలాగే 'పెద్ద చెరువు' సుందరీకరణ పనులు నేటికీ పూర్తి కాకపోవడం విచారకర మన్నారు.మాదిగ కుంట దుర్వాసన వల్ల దోమల ఉధృతి పెరిగి,ప్రతి ఏటా రాయికల్ ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్న నాయకులు పట్టించుకోవడం లేదన్నారు.డబల్ బెడ్ రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నాయని,వాటిని ఇప్పటివరకు పూర్తి చేయలేదన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మీ రాజకీయ లబ్ధి కోసం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడుకుంటున్నారని విమర్శించారు.పట్టణంలో డిగ్రీ కాలేజీ బిల్డింగ్ ఉన్నప్పటికీ,తగినంత స్టాఫ్ (బోధన సిబ్బంది) లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విద్యా సౌకర్యాలను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు.రాయికల్ పట్టణంలో వైకుంఠధామంలో డంపింగ్ యార్డ్ నిర్వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టణంలోని వైకుంఠధామాలను సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని కోరారు. రాయికల్ పట్టణ ప్రజలు చాలా చైతన్యవంతులని, వారు అన్ని అంశాలను గమని స్తున్నారని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీ,ఎమ్మెల్యే ఎన్నికల్లో సాధించిన మెజారిటీని స్పూర్తిగా తీసుకుని ,ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కూడా బిజెపి చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసి,మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేయాలని కోరారు.ఈ సమావేశం లో రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి,మండల నాయకులు కునారపు భూమేష్, కడార్ల శ్రీనివాస్,మచ్చ నారాయణ,వాసం రాము,బన్న సంజీవ్,సమల్ల సతీష్,అల్లె నర్సయ్య,బొడుగం శ్రీకాంత్ మరియు పట్టణ పదాధికారులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు టాస్కా ఆసరా

సూర్య జగిత్యాల అర్బన్



వయో వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేశారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోధికుల సంరక్షణ చట్టం పై జిల్లా స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు, టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 36 మంది సీనియర్ సిటీజేన్ల ను మెమోంటోలు, శాలువాలతో సన్మానించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని, మోసంతో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవృద్ధుల చట్టంలోని అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జీ.ఆర్.దేశాయ్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శులు బొబ్బటి కరుణ,కే. సత్యనారాయణ, ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి, మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,ఉమ్మడి జిల్లా యువజన జేఏసీ అధ్యక్షుడు ధోనూరి భూమాచారి మహిళా జేఏసీ అధ్యక్షులు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ, జిల్లా, డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వానికే క్రికెట్ పోటీలు

**- ఏ. సి. పి.**

సూర్య బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో సీసీఎస్? కానిస్టేబుల్ ప్రమోద్?? దారుణ హత్యకు గురైన సందర్భంగా బాల్కొండ లో కానిస్టేబుల్ క్రీ,, శే,, ప్రమోద్ స్మారక క్రికెట్ పోటీలు నిర్వహిస్తు న్నట్లు నిజామాబాదు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బసవ రెడ్డి అన్నారు.శుక్రవారం బాల్కొండ లో అన్నారు. క్రీడాకారుల శారీరక దృఢత్వానికే క్రికెట్ పోటీలని ఏ. సి. పి. బస్వారెడ్డి పేర్కొన్నారు. టీ-10 స్థాయి క్రికెట్ పోటీలను ప్రారం భిస్తూ వివరించారు.ఈ పోటీలలో గేలుపోందిన మొదటి స్థానం వారికీ రూ, 50 వేలు, ద్వితీయ స్థానం లో నిలిచిన వారికీ రూ, 30 వేలు అలాగే ప్రతి టీం లో మ్యాన్ అఫ్ ది మ్యాచ్ కు నగదు బహుమతులు ఉన్నాయని ఎస్.ఐ సైలెందర్ తెలిపారు.పోటీల ప్రారంభంలో పోలీస్ జట్టు కు ఏ. సి. పి బ్యాటింగ్ చేయగా బాల్కొండ జట్టుకు బాల్కొండ ప్రథమ పౌరుడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గాండ్ల రాజేష్ బౌలింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాండ్ల రాజేందర్,గ్రామ పంచాయతీ సభ్యులు పుల్లాయి నవీన్,పిట్ల దయాకర్,అడ్వాల నరేష్,తెడ్డు సందీప్, తిరునగరి నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యునస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కొబ్బరికాయ కొట్టినా,ఆ గౌరవం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

**- గ్రామాల అభివృద్ధికి 277 కోట్ల నిధుల విడుదల- ఏ పార్టీ అనేది కాదు... అభివృద్ధి అనేది పౌర హక్కు - మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**

పదేళ్లు రాజ్యం చేశారు కదా ఒక్క ఇల్లు కూడా కట్టలేదు,కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లకు కొబ్బరికాయ కొట్టినంత మాత్రాన ఆ గౌరవం కాంగ్రెస్ పార్టీకే దక్కుతు ందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను మాజీమంత్రి జీవన్ రెడ్డి ప్రారంభిం చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అర్హులైన నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు అందించి,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. కరీంనగర్లో జరిగిన సమావేశంలో తనకు మొదటి ప్రాధాన్య ంగా మాట్లాడేందుకు అవకాశం కల్పించిన కేసీఆర్ కు బోర్నపల్లి బ్రిడ్జ్ మంజూరు చేయాలని సూచించడంతో వెంటనే 70 కోట్ల నిధులు మంజూరు చేశారని, అంతమాత్రాన నేను పార్టీ మారలేదన్నారు. పార్టీలు ఏదైనా అభివృద్ధి అనేది పౌర హక్కుగా భావించాలన్నారు.టిఆర్ఎస్ 10 ఏళ్లు అధికారంలో ఉన్న ప్రజల సమస్యను



పట్టించుకోలేదని,పదేండ్ల ప్రజల నిరీక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి అర్హులైన అందరికీ ఉచిత రేషన్ కార్డు,ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం,సన్న బియ్యం, సబ్సిడీ సిలిండర్ లాంటి పథకాలను అందించి అదుకుందన్నారు.రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఉచిత విద్యుత్తు అందిస్తామని వైయస్ రాజశేఖర్ రెడ్డి హామీ ఇస్తే, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకుంటారని ఎద్దేవ చేశారన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తరువాయి రైతంగానికి ఉచిత విద్యుత్తు పథకాన్ని ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న రకాల వడ్లను ప్రోత్సహించేందుకు రైతులకు సన్న రకాలకు 500 ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 277 కోట్ల నిధులను విడుదల చేశారని తెలిపారు.రోడ్ల సమస్యలను మంత్రి అడ్లూరి తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.అనంతరం రాయికల్ పట్టణంలో బస్వన్న నృత్యాలు తిలకించి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మాజీ జడ్పీటీసీ గోపి మాధవి,సర్పంచ్ తలారి నాగమణి రాజేష్,ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి,నాయకులు తంగేళ్ల రమేష్,కొయ్యడి మహిపాల్,కడకుంట్ల నరేష్, మున్ను,మోబిన్,బత్తిని భూమయ్య,రాకేష్ నాయక్, మంద రమేష్,మసూద్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటు చేయాలి -మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలుతోపాటు, క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే మల్టీ పర్పస్ శానిటేషన్ కార్మికుల భవిష్యత్తు కు భరోసా కల్పించేందుకు ప్రావిడెంట్ ఏర్పాటుతోపాటు ఉద్యోగ భద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పత్రికలకు ఒక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలక మండళ్లకు, తెలుగువారి ఆత్మీయ పండుగ అయిన సంక్రాంతి శుభ సందర్భాన, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.277 కోట్ల నిధులు విడుదల చేయటం పట్ల జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి చేపట్టే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాల అమలు భాధ్యత ప్రధానంగా గ్రామ పంచాయతీల పైనే ఉంటుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖలో నొక్కి చెప్పారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆలోచనా విధానానికి అనుగుణంగా, గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణతోపాటు, కేంద్ర -- రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధుల కల్పన కూడా ప్రధానమని, అందులో భాగంగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒకవైపు గ్రామీణ ప్రాంతంలోని, వ్యవసాయ కూలీలకు, ఉపాధి కోరుకునే వారందరికి ఉపాధి కల్పించడంతో పాటు, నిర్మాణాత్మకంగా ఆదాయం కొరకు కూడా ఉపయోగపడుతుందన్నారు. గ్రామస్థా యిలో చేపట్టబడే అభివృద్ధి కార్యక్రమాలకుతోడు, కేంద్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చబడే కేంద్ర 15 ఫైనాన్స్, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చే స్టేట్ రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ నిధులకుతోడు, క్రయ విక్రయాలపై సమకూరే ఆదాయం, ఇతర ఏవిధమైన నిధులు అయినను, నిబంధనల మేరకు, గ్రామ పంచాయతీలకు విడుదల చేయబడినప్పుడు మాత్రమే గ్రామాల్లో ఆశించిన అభివృద్ధి కార్యక్రమాలు చేసే అవకాశముంటుం దని మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖలో పేర్కొ న్నారు.ఈ నిధులతో కూడిన అభివృద్ధికితోడు, గ్రామ పంచాయతీ విధిగా నిర్వహింపచేయవల సిన బాధ్యతలు పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ ప్రధానంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో మల్టీ పర్పస్ వర్కర్ల పైనే ఉంటు ందని అన్నారు.ఈ కార్మికులకు సంబంధించిన వేతనాలు రూ.9,500 మాత్రమేనని అన్నారు రూ..9,500 తో ఆధారపడి కొనసాగుతున్న వారి భవిష్యత్తుకు సంబంధించి ప్రభుత్వంచే గాని, సంబంధిత గ్రామ పంచాయతీల నుండి గాని ఏవిధమైన ఉద్యోగ భద్రత లేకపోవడంతో అభద్రతా భావంతో జీవితం కొనసాగిస్తున్నారని వివరించారు. దేశాభివృద్ధికి ఆధారమైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధుల విడుదలక ంతోడు, ప్రభుత్వ కార్యక్రమాలు, గ్రామ పంచా యతీల బాధ్యతలు నెరవేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు భవిష్యత్ భరోసా కోసం ప్రాదిడెంట్ ఫండ్ ఏర్పాటు చేయటంతో పాటు ఉద్యోగభద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహారాష్ట్రలో మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి విజయం పట్ల బీజేపీ సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో జగిత్యాల లోని తహసిల్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సీట్ల పంపిణీ చేయడం జరిగింది. మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి ఎన్డీఏ కూటమి విజయకేతన ఎగిరేసిన సందర్భంగా స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి సీట్లను పంచారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ మాట్లాడు తూ. ఎక్కడ ఎన్నికలు నిర్వహించిన బిజెపి పార్టీ విజయకేతనం ఎగురవేయ డం చాలా సంతోషకరం అని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా దూసుకెళ్తుందని మొన్న కేరళలో నేడు మహారాష్ట్రలో రేపు తెలంగాణలో రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో కాషాయం ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు సిరికొండ రాజన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేసిన మాజీ మంత్రి

**సూర్య,రాయికల్**



మండలం లోని మైతాపూర్ గ్రామానికి చెందిన జంగం రాజు కు హైదరా బాద్ నిమ్స్ ఆసుపత్రి లో మెదడు సంబంధ శస్త్ర చికిత్స జరుగగా,రాష్ట్ర ప్రభుత్వం నుండి రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్వోసి ని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కుటుంబ సభ్యులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తలారి రాజేష్,తంగేళ్ల రమేష్,అత్తి నేని గంగారెడ్డి,ఎంబారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బహురూపి ఉత్సవాలకు గాయకుడు గంగాధర్ నాయక్ బృందం

**సూర్య,రాయికల్**



సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూరు వారు నిర్వహించు బహురూపి నేషనల్ థియేటర్ ఫెస్టివల్ రంగాయన మైసూర్ లో ఈనెల 12 నుండి 18 వరకు జరిగే ఉత్సవములో తెలంగాణ రాష్ట్రం నుండి 18వ తేదీన ప్రదర్శన ఇవ్వటానికి రాయికల్ మండలం ఒడ్డె లింగాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సామజిక ఉద్యమ కళాకారుడు భూక్య గంగాధర్ నాయక్ బృందం పాల్గొనునున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యేక వేషాదరణ కలిగిన లంబాడ నృత్యం చేయడానికి17 మంది యువకళకారులు ఇట్టి ఉత్సవాలకు బయలుదేరారు.కార్యక్రమం బాధ్యులుగా జాతీయ యువజన అవార్డు గ్రహీత రేండ్ల కళింగ శేఖర్, ప్రదర్శన ఇంచార్జిగా గంగాధర్ నాయక్, వో క్షి డి డి యు జి కే వై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ కరీంనగర్ నుండి పదిమంది బంజారా నృత్య కళాకారినిలు,సెంటర్ మేనేజర్ మమత. వారితో పాటు యువ కళాకారులు ఇన్స్ట్రుమెంట్ ప్లేయర్స్ ఇస్లావత్ నాగరాజు నాయక్,ప్యాడ్ వెంకన్న, డోలక్ రాజు,డప్పు మహేష్ తదితర కళాకారులు ప్రదర్శన ఇవ్వడానికి మైసూర్ బయలుదేరారు. వీరిని పలువురు కళాకారులు,నాయకులు అభినందనలు తెలిపారు.

## నిబంధనలో అతిక్రమించిన ట్రాక్టర్ యజమానికి జరిమానా

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలోని లాలపల్లె రోడ్డు నిబంధ నలను అతిక్రమించి కె జి విల్ ట్రాక్టర్ను రోడ్డు పై తీసుకెళ్ళుతున్న పెనుకుల శ్రీనివాస్ ట్రాక్టర్ మంగళవారం సాయంత్ర పోలీస్ పెట్రోలింగ్ చేస్తుండగా ఎలిగేడు ఎస్ ఐ మధుకర్ పట్టుకొ ని పోలీస్ టేషన్ కు తరలించారు. రెండు రోజులు హాలిడే ఈరోజు ఉదయం తహసీల్దార్ కు అప్పగించగా తహసీల్దార్ యాకన్న రూ. 5 వేల జరిమానా విధించడని ఆయన తెలిపారు. ఖరీఫ్ సిజన్ కు ముందుగానే ట్రాక్టర్ యజమానులకు సూచించారు. అయినా వారి లో మార్పు రాలేదని ఇంకా ఎక్కడైనా రోడ్ల పై కె జి విల్ ట్రాక్టర్ ల ను నడుప వద్దని వారు సూచించారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో సుధీర్ టీమ్ విన్నర్ కురాకుల వినయ్ టీమ్ రన్నర్ అప్

**సూర్య ముత్తారం**



క్రికెట్ టోర్నమెంట్ లో సుధీర్ టీమ్ విన్నర్. మండలంలోని సీతంపేట గ్రామ స్థాయిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గ్రామానికి చెందిన జక్కుల సుధీర్ టీమ్ విజేతగా నిలిచింది. రన్నర్ అప్ గా కురాకుల వినయ్ టీమ్ నిలిచింది. రెండు టీమ్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈ టోర్నమెంట్ నిర్వహించిన 5వ వార్డు సభ్యులు బోయిని శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన మధురం హోటల్ వాళ్ళకు క్రీడాకారుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామ పంచాయతీలకు సిఎం ప్రత్యేక నిధులు

## - 15వ ఆర్థిక సంఘం నిధులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**సూర్య, శంకరపట్నం**

గ్రామ పంచాయతీల అభివృద్ధికి కీలకమైన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నిధులను రెండు నెలల్లోనే వినియోగించేలా పంచాయతీరాజ్ శాఖ మార్గదర్శకాలు జారీ చేయడంతో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాల్లో ఉత్సాహం నెలకొంది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ప్రకటించడంతో సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సిఎం ప్రత్యేక నిధులు, కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామాభివృద్ధికి ఊతం లభించనుంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 316 గ్రామ పంచాయతీలు ఉండగా, సిఎం ప్రత్యేక నిధుల కింద సుమారు రూ. 26 కోట్ల వరకు అందే అవకాశం ఉందని అంచనా. పెద్ద పంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ. 5 లక్షల చొప్పున నిధులు కేటాయించనున్నారు. మొత్తం నిధుల్లో పెద్ద పంచాయతీలకు సుమారు రూ. 15 కోట్లు, చిన్న పంచాయతీలకు రూ. 11కోట్లు అందుతాయని అధికారులు భావిస్తున్నారు. 2011 జనాభా ప్రాతిపదికన కేంద్రం నుంచి నిధులు విడుదల కానున్నాయి. గ్రామ పంచాయతీలకు వ్యక్తి ప్రాతిపదికన ఏడాదికి రూ. 618 చొప్పున నిధుల మంజూరుకు కేంద్రం ఆమోదం తెలిపింది. వీటికి తోడు సిఎం ప్రత్యేక నిధులు అందితే పల్లెల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఇక పంచాయతీలు వసూలు చేసే ఇంటి పన్ను, నీటి పన్ను,వృత్తి పన్ను, వారాంతపు సంతలు, మార్కెట్ల నిర్వహణ, పంచాయతీ ఆస్తుల అద్దెల ద్వారా సొంత ఆదాయం సమకూరనుంది. రాష్ట్ర ప్రభుత్వం స్టాంప్ డ్యూటీ వాటాను కూడా చెల్లించనుంది. నిధుల్లో 30 శాతం ఉద్యోగుల జీత భత్యాలకు, 15 శాతం పారిశుద్ధ్యం వీధి దీపాలు, తాగు నీటికి, 20 శాతం రహదారులు, కాలువల అభివృద్ధికి, మిగతా 10 శాతం ఇతర అవసరాలకు వెచ్చించాల్సి ఉంటుంది. ఈ నిధులు ఎంత మేరకు ఎప్పుడు అందుతాయన్న దానిపై గ్రామ పాలకవర్గాలు ఎదురుచూస్తున్నాయి.

### మినీ థియేటర్ల ద్వారా రోడ్డు భద్రత పై అవగాహన

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ లోని ప్రైవేట్ మినీ థియేటర్ ద్వారా రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగిందని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాలపై అత్యంత ప్రభావం చూపే రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు వివిధ రూపాల్లో ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతకు సంబంధించిన లఘు చిత్రాలను, ప్రకటనలను ప్రదర్శించడం ద్వారా ప్రేక్షకులపై, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపే వీడియోలు, సినిమా అయిపోయిన తర్వాత వాహనదారులు వెళ్లేటప్పుడు, పార్కింగ్ సిబ్బంది ద్వారా హెల్మెట్ ధరించమని సూచించడం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించిన వారిని గుర్తించి హెచ్చరించడం వంటివి చేయవచ్చని అన్నారు. రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు రోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేనని, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్లాలని సూచించారు. స్కూల్ ఆటోలు, బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దన్నారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హెూంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మార్కండేయ జయంతికి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**సూర్య - మానకొండూర్ :**

శీ మార్కండేయ జన్మదిన వేడుకలను భారతదేశంలో ఘనంగా నిర్వహించుకోవాలని శ్రీ మార్కండేయ స్వామి మాల ధారణ మార్గ దర్శకులు పద్మశాలి పద్మ కులరత్న చిలిక నర్సప్ప గురుస్వామి అన్నారు.శుక్రవారం మానకొండూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దేవసాని సంపత్ ఆధ్వర్యంలో మానకొండూరు మండల పద్మశాలి కులస్తుల సమావేశం శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ మార్కండేయ స్వామి మాల ధారణ మార్గ దర్శకులు నర్సప్ప గురుస్వామి హాజరై మాట్లాడారు.భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో శ్రీ మార్కండేయ స్వామి మాలదారులు ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ నెల 21-01-2026 బుధవారం రోజున మార్కండేయ జయంతిని ఘనంగా జరపాలని మన ఆచార వ్యవహారాలను,సాంప్రదాయాలను, మన ఋషి సంప్రదాయాలను, సనాతన ధర్మ రక్షణకై ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ భక్తి భావనలతో ఉండాలని ఇందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని గురుస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిహెచ్ కనకరాజు, యువజన ప్రధాన కార్యదర్శి దూస నరేందర్, సిలివేరి సత్యనారాయణ,విడపు సంపత్, దాసరి వీరభద్రస్వామి,చిలగాని జగన్,సిరిపురం సంపత్, బొప్పు శ్రీధర్,దూస కొటేషము, తదితరులు పాల్గొన్నారు.

### విక్టరీ వెంకటేష్ రాణా యువత ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

గోదావరిఖనిలో విక్టరీ వెంకటేష్ రాణా యువత ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ థియేటర్ మేనేజర్ రమేష్, వెంకటేష్ ఫ్యాన్స్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల చేసి, థియేటర్ స్టాఫ్ వద్ద క్యాలెండర్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆలకుంట రాజేందర్, చిప్పకుర్తి రాజు, సిద్ధూ తల్వార్, సలాకుల సది, పారిపెల్లి వెంకటేష్, ఉప్పుల వెంకటేష్, కాంపల్లి అనిల్, జూపాక శ్రీకర్, పందిల సంతోష్, కల్వల విశాల్, సబ్బానీ రాజేష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**- ఎస్ఐ ఆవుల తిరుపతి**

**సూర్య, వీణవంక:(4)**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి పేర్కొన్నారు. వీణవంక మండలంలోని మల్లన్న పల్లె గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన - మధుకర్ రెడ్డిలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ గ్రామంలో ఉన్న పాలకవర్గం సైతం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం పాలకవర్గంతో పాటు గ్రామంలో ఉన్న యువత సహాయ, సహకారాలు అందించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. మొదటి బహుమతిగా బెజ్జంకి రాకేష్ టీం, రెండవ బహుమతి మండల ప్రశాంత్ టీం గెలుపొందారు. అనంతరం విజేతలకు గ్రామ సర్పంచ్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ ఉప సర్పంచ్ మండల రాజు, వార్డు సభ్యులు గాజుల సతీష్, సదయ్య, ఉమ్మెత్తల లత నారాయణ రెడ్డి, జమున, రాజు, గగన లక్ష్మణ్, మండల ప్రశాంత్, కన్నవేన ఐలయ్య, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### వీణవంకలో బిజెపి 'బూత్ నిర్మాణ్ అభియాన్ణ కార్యశాల

**సూర్య, ?వీణవంక**



బిజెపి వీణవంక మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ అధ్యక్షతన "బూత్ నిర్మాణ్ అభియాన్ - మండల కార్యశాల" సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా బూత్ నిర్మాణ్ అభియాన్ కో - కన్వీనర్ సిహెచ్ నరసింహ రాజు ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నరసింహ రాజు మాట్లాడుతూ... పార్టీ విజయానికి బూత్ స్థాయి కార్యకర్తలే బలమైన పునాది అని కొనియాడారు. ప్రతి నాయకుడు తమ పరిధిలోని బూత్‌లను పటిష్టం చేయాలని, సమగ్ర ఓటరు డేటాతో ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరావేయాలని పిలుపునిచ్చారు. శక్తి కేంద్రాల ఇంచార్జీలు బూత్ కమిటీలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో కూడిన ప్రణాళికలే ఎన్నికల్లో విజయాన్ని అందిస్తాయని, కార్యకర్తల అంకితభావమే పార్టీకి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్, మండల కన్వీనర్ ముత్యాల రవీందర్, నాయకులు దాసరి భాస్కర్, బొంగోని ఎల్లా గౌడ్, నల్లగొని రమేష్ గౌడ్, దేవల్ రెడ్డి, పర్లపెల్లి స్వామి, రమణా రెడ్డి, సమ్మయ్య, దామోదర్, పత్తి శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర రావు, సిలివేరు రాజు, సీనియర్ నాయకులు, శక్తి కేంద్రాల ఇంచార్జీ లు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

### నూతన తాసిల్దార్‌ను కలిసిన మీసేవ ఆపరేటర్‌లు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలను స్వీకరించిన భాస్కర్‌ను ఇల్లందకుంట మండలం మీసేవ ఆపరేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన తహసిల్దార్ భాస్కర్ ఆధ్వర్యంలో మండలంలోని మీసేవ, ఇంటర్నెట్ సెంటర్లు నిర్వహించే వారితో మీటింగ్ ఏర్పాటు చేసి భూభారతి రిజిస్ట్రేషన్ లో వచ్చే సమస్యలపై చర్చించి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు తమ పరిమితులకు కట్టుబడి పని చేయాలని, రిజిస్ట్రేషన్ సమయంలో ఎదురయ్య సమస్యలపై సలహాల కొరకు తప్పనిసరిగా తహసిల్దార్ ఆఫీస్‌ను సంప్రదించాలని అందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన దాసరి రాజమల్లు వీణవంక మండలంకు బదిలీ కాగా హుజురాబాద్ డీఈవో భాస్కర్ ఇల్లందకుంట తహసిల్దారుగా బదిలీ కాబడ్డారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్లు ఎం.శివకుమార్, దార సురేష్, గన్ను శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### నేడు హుజురాబాద్ జిల్లా సాధన కోసం నిరాహార దీక్ష

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ కేంద్రంగా జిల్లా సాధన కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో ఈనెల 17వ తేది శనివారం హుజురాబాద్ పట్టణంలో నిరాహార దీక్ష చేపడుతున్నట్లు హుజురాబాద్ జిల్లా సాధన సమితి జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం అన్నారు. శుక్రవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని విఎల్ఆర్ గార్డెన్ లో జిల్లా సాధన కోసం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకు జిల్లా సాధన కోసం జేఏసిగా ఏర్పడి పోరాటం చేస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో, మేధావులతో, విద్యావంతులతో, అన్ని వర్గాల ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళుతున్నట్లు ఆయన తెలిపారు. శనివారం జరిగే నిరాహార దీక్షకు హుజురాబాద్ సైదాపూర్, శంకరపట్నం, వీణవంక, ఇల్లంతకుంట, జమ్మికుంట, కమలాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, టేకుమట్ల, వావిలాల మండలాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

### లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**సూర్య రామడుగు**



లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ కోదండ రాములు కరీంనగర్ లయన్స్ క్లబ్ గోపాల్‌రావు పేట అధికారిక పర్యటన సందర్భంగా రామడుగు మండలం గోపాల్‌రావు పేట లయన్స్ క్లబ్ వారు కొన్ని సేవ కార్యక్రమాలు చేశారు. ప్రభుత్వ పాఠశాల గోపాల్ రావు పేటకు 40000 వేలరూపాయల విలువైన వాటర్ కూలర్ అంగవాడి సెంటర్1కు 5000 వేల విలువైన ఫ్యాన్ ముగ్గురు విద్యార్థులకు డ్రెస్‌లు గ్రామ పంచ చాయతీ సిబ్బందికి బ్లాంకెట్స్ పంపిణీ వెంకటేశ్వర టెంపుల్ లో2 సిమెంట్ బెంచీలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ కోదండరాములు జిల్లా కోశాధికారి గాలిపెల్లి వెంకట్ జిల్లా నాయకులు నారాయణరావు రమేష్,రీజియన్ చైర్మన్ జితేందర్ జోన్ చైర్మన్ కర్ర ప్రభాకర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాంపల్లి శ్రీనివాస్ సెక్రెటరీ పాకాల మోహన్ కోశాధికారి గొడుగు అంజియాదవ్ మాజీ జోన్ చైర్మన్ లు కర్ర శ్యాం సుందర్ రెడ్డి కొడిమ్యాల వెంకటరమణ డైరెకర్స్ కర్ర రాజిరెడ్డి, కోట్ల మల్లేశం, చాడ దామోదర్ రెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, ముదుగంటి రాజిరెడ్డి, వోడ్నాల శ్రీనివాస్, ముదుగంటి చంద్రశేఖర్ రెడ్డి, మచ్చ గంగయ్య అంగన్వాడీ టీచర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కుటుంబాన్ని పరామర్శ...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీరామ్ నాయక్ వారి నాన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని శుక్రవారం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి చాంద్ పాషా, వీర్నపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సామల్ల దేవరాజు, పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు.

## వినూత్న ఆలోచనతో కైట్ ఫెస్టివల్ నిర్వహించిన నూతన వార్డ్ మెంబర్ నార శ్రీజ సాయికుమార్

సూర్య కొడిమ్యాల



కొత్తగా వార్డ్ మెంబర్‌గా ఎన్నికైన నార శ్రీజ సాయికుమార్ ప్రజలతో మరింత సన్నిహితంగా మమేకమయ్యే ఉద్దేశంతో వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. తమ వార్డ్ పరిధిలో కైట్ ఫెస్టివల్ పోటి విజయ వంతంగా నిర్వహించి స్థానిక ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పండుగల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూనే, సమాజంలో ఐక్యత, ఆనందం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కైట్ ఫెస్టివల్‌ను నిర్వహించినట్లు నార్ల శ్రీజ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వార్డ్‌లో సానుకూల వాతావరణం నెలకొనడమే కాకుండా, యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచే ప్రయత్నంగా అభివర్ణిస్తున్నారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని విశేషంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరుతున్నారు.పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వగ మొదటి బహుమతి వరుణ్,రెండవ బహుమతి లక్కీ మూడవ బహుమతి, ప్రణీత్‌లు గెలుచుకున్నారు.కొత్తగా ఎన్నికైనప్పటికీ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి,వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న నార శ్రీజ సాయి కుమార్ ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## పల్లెలు సాంప్రదాయాలకు పుట్టినిల్లు

**- ఎస్ఐ చంద్రకుమార్**

సూర్య - సుల్తానాబాద్



పల్లెలు సాంప్రదాయాలకు పుట్టినిల్లు లాంటివని సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీ 9వ వార్డులో వార్డు సభ్యులు కల్లెపల్లి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి. ఎస్ఐ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలు ప్రకృతి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు కేవలం పోటీ భావనకే కాకుండా సామాజిక ఐక్యతను చాటే కార్యక్రమాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో మహిళలు, యువత భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు.అనంతరం విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మండల రమేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎలిగేటి సదానందం, గాలిపల్లి రాజమల్లు, కల్లెపెల్లి మహేందర్, కల్లెపెల్లి దేవేందర్, పూసల కిషోర్, వడ్లూరి మహేష్, కల్లెపెల్లి సాయి, బొబ్బిడాల భరత్, మనోజ్, అరవింద్, వినోద్, ప్రతాప్, స్వామి నంబయ్య, రవి, వీరయ్య, అనిల్, దుర్గరాజు, రాములు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు

**- గ్రామాల్లో ముగ్గుల, పతంగుల పోటీలు**

సూర్య రుద్రంగి

రుద్రంగి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సంక్రాంతి వేడు కలు గురువారం ఘనంగా నిర్వ హించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో మహిళలు ముగ్గులు, యువకులు ఆటలు, చిన్నారులు పతంగుల ఎగురవేసి ఉల్లాసంగా జరుపుకున్నారు. బీజేపీ నాయకులు నంద్యాడపు వెంకటేష్, బోయిని రాజు ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు అందజేశా రు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు వాళ్ల సంస్కృతి సంప్రదాయాల్లో ఈ పండుగలు ఒక భాగమని అన్నారు. సంస్కృతి సంప్ర దాయాలను కాపాడుకోవలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సం క్రాంతి పండగ మండలంలోని రైతులు, మహిళలు, కార్మికులు ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## గృహ జ్యోతి పథకంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని పిల్లల చదువులకు ఉపయోగించండి

**- ప్రజలకు అవగాహనలో మంథని ట్రాన్స్ కో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు**

సూర్య ముత్తారం



గృహ జ్యోతి పథకంతో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని పిల్లల చదువులకు ఉపయోగించుకోవాలని మండలంలోని ఖమ్మంపల్లి, సీతంపేట, రామకృష్ణాపూర్ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమంలో మంథని ట్రాన్స్ కో సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రజా ప్రభుత్వం గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని, మీరు వాడిన బిల్లులను ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థకు చెల్లిస్తుందని, విద్యుత్ బిల్లుల ఖర్చు చేసే డబ్బులను పిల్లల చదువు, మీ ఆరోగ్యం, కుటుంబా అవసరాలకు ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 52,82,498 కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందారని, సుమారు 3 కోట్ల 593 కోట్లు ప్రభుత్వం లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు డబ్బులు చెల్లించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి లైన్ మెన్ కుమారస్వామి, అసిస్టెంట్ లైన్ మెన్ రాజేష్, సిబ్బంది నాగరాజు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు విజేతలకు బహుమతులు అందజేశారు.

ఎలిగేడు - సూర్య



ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో గ్రామ స్థాయి యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో విలేజ్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గ్రామానికి చెందిన పలువురు యువకులు క్రికెట్ జట్లు ఉత్సాహంగా పాల్గొని ఆసక్తికరంగా పోటీపడ్డాయి. గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమానికి గ్రామంలోని ఐకెబి సెంటర్ మైదానాన్ని వినియోగించారు. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మెన్స్ టీం యునైటెడ్ జట్టు మొదటి స్థానాన్ని సాధించగా, సుల్తాన్‌పూర్ రైజర్స్ యూత్ జట్టు రెండో స్థానాన్ని దక్కించుకుంది.ఈ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాపయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలు మరియు పాల్గొన్న క్రీడాకారులను అభినందించి ప్రోత్సహించారు. యువతలో క్రీడాస్ఫూర్తి, స్నేహభావం పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ రావు, కవిత – రాజు వార్డ్ నెంబర్, పి ఈ టి లు ,సతీష్, స్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## స్నేహితుడికి రూ.25 వేల ఆర్థిక సహాయం

ఎలిగేడు - సూర్య



ఎలిగేడు మండలం దులికట్ట గ్రామానికి చెందిన రేవెల్లి సంపత్ సుమారు 16 సంవత్సరాల క్రితం కూలి పని చేస్తూ జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో సంపత్ నడుము భాగానికి బలమైన గాయం కావడంతో నడుము నుంచి కాళ్ల వరకు పూర్తిగా పనిచేయని స్థితికి చేరుకున్నారు. అప్పటి నుంచీ ఆయన వీల్‌చైర్‌కే పరిమితమై జీవనం సాగిస్తున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న సంపత్ క్లాస్మేట్స్ మిత్రులు (2007--08 బ్యాచ్) మానవీయ స్పందనతో ముందుకు వచ్చి ఆయనకు రూ.25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న తమ స్నేహితుడికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి ఈ సహాయం చేసినట్లు మిత్రులు తెలిపారు.

## ఘనంగా ఆర్మీ డే వేడుకలు

సూర్య - పెద్దపల్లి రూరల్ 03:

ఆర్మీ డే వేడుకలు పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సోగాల సురేష్ ఆర్మీజవాన్ గా 22 ఏళ్లుగా పనిచేస్తూ దేశ రక్షణలో భాగస్వామిగా సేవలందిస్తున్న సందర్భంగా ఆర్మీ డేను పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లిలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ సేన అభిమాన సంఘం నాయకులు కీర్తి రాజయ్య, గుమ్మడి విజయ్, సూత్రపు పరమేశ్వర్, జంగిలి శేఖర్, కనుకుంట్ల సదానందం, జంగిలి రాములు, కోల అనిల్, గాండ్ల సాయి కుమార్, ఇటవేన శ్రీనివాస్, అనుమాల శ్రావణ్ కుమార్, గుంపుల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విక్టరీ వెంకటేష్ రాణా యువత ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.

సూర్య యైటింక్లయిన్ కాలనీ



గోదావరిఖనిలో విక్టరీ వెంకటేష్ రాణా యువత ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ థియేటర్ మేనేజర్ రమేష్, వెంకటేష్ ఫ్యాన్స్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల చేసి, థియేటర్ స్టాఫ్ వద్ద క్యాలెండర్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆలకుంట రాజేందర్, చిప్పకుర్తి రాజు, సిద్ధూ తల్వార్, సలాకుల సది, పారిపెల్లి వెంకటేష్, ఉప్పుల వెంకటేష్, కాంపల్లి అనిల్, జూపాక శ్రీకర్, పందిల సంతోష్, కల్వల విశాల్, సబ్బానీ రాజేష్, రెహమాన్ పాల్గొన్నారు.

## యూఏఇ పద్మశాలి కుటుంబాల సంక్రాంతి వేడుకలు

**- లవ్ లేక్ దుబాయిలో ఘనంగా నిర్వహణ**

సూర్య - సుల్తానాబాద్



యూఏఇ పద్మశాలి కుటుంబాలు లవ్ లేక్, దుబాయిలో సంక్రాంతి వేడుకలను అత్యంత ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో 145 మందికి పైగా సభ్యులు పాల్గొనడంతో పండుగ వాతావరణం సాంస్కృతిక వైభవంతో వెల్లివిరిసింది. కార్యక్రమంలో జంటల ఆటలు, మహిళల ఆటలు, పిల్లల ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిల్లల భోగి పళ్ళు కార్యక్రమం తెలుగు సంప్రదాయాల గొప్పతనాన్ని చాటుతూ అందరి మన్ననలు పొందింది. చిన్నారులు పాల్గొన్న పోస్టర్ మేకింగ్ కార్యక్రమం సంక్రాంతి పండుగ సారాన్ని సృజనాత్మకంగా ప్రతిబింబించింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకారం అందించిన స్పాన్సర్లను సత్కరించడం, సీనియర్ సిటిజన్లను గౌరవించడం జరిగింది. వివిధ పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోస్ట్ పవన్, యూఏఇ పద్మశాలి గ్రూప్ స్థాపక సభ్యులు సదానంద్, సుధాకర్ , అశోక్, లక్ష్మీనారాయణ, జగదీశ్, సురేష్, సందీప్, రాజేష్, శ్రీనివాస్, నాగేంద్ర, జన, సతీష్, నరేందర్, ఉమేష్, శిరీష్, కపిల్ల పాల్గొన్నారు .భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## ఇస్రో సైంటిస్ట్‌గా ఎన్నికైన యువకుడికి ఘన సన్మానం

**- సైంటిస్ట్ సాయిచరణ్ సన్మానించిన సర్పంచ్ మల్లుగారి పద్మ**

సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చోక్కయ్య గారి శ్రీనివాస్–శివరంజని దంప తుల కుమారుడు సాయి చరణ్ ఇస్రో ఆధ్వ ర్యంలో నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో సైం టిస్ట్ (జియో ఇన్ఫర్మేటిక్స్)గా ఇటీవల ఎంపి క కావడంతో శుక్రవారం గంభీరావు పేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ–నర్సయ్య గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. సైంటిస్ట్ సాయి చరణ్ తండ్రి శ్రీని వాస్ ఆర్టీసీలో సామాన్య ఉద్యోగి. తల్లి శివరంజని గృహిణి, స్వయం కృషి తో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరు కున్న యువకుడిని ఉపాధ్యాయు లు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సయ్య గౌడ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.